దశరథ కుటుంబ సభ్యులను పరామర్శించిన చెరుపల్లి

నవతెలంగాణ-చిట్యాల



చిట్యాల మండలం నేరడ గ్రామానికి చెందిన పగిళ్ల దశరథ కుమారుడు అనిల్ కుమార్ ఇటీవల అనారోగ్యంతో మరణించాడు. ఈ విషయం తెలుసుకున్న సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు మంగళవారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నేరడ గ్రామ శాఖ కార్యదర్శి కందగట్ల గణేష్, ఐతరాజు అంజయ్య, ఐతరాజు భిక్షం, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
నల్లగొండ
బుధవారం | అక్టోబర్ 04, 2023 | www.navatelangana.com

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నవతెలంగాణ-అడవిదేవులపల్లి



అడవిదేవులపల్లి మండల పరిధిలోని బాల్నేపల్లి అడవిదేవులపల్లి మట్టి రోడ్లో మంగళవారం రోడ్డు ప్రమాదంలో గంజన బోయిన శ్రీను 50 సంవత్సరాలు వ్యక్తి మృతి చెందారు. వివరాల్లోకెళ్తే గంజన బోయిన శ్రీను రోజువారి కూలి . శ్రీను పని ముగించుకుని తన భార్యతో కలిసి బైక్ పై చిట్యాల గ్రామం నుండి అడవిదేవులపల్లికి వస్తున్న మార్గ మధ్యలో యాదాద్రి థర్మల్ ప్లాంట్ వాటర్ కోసం పైప్ లైన్ల నిర్మాణం జరుగుతున్నాయి. నిర్మాణం కోసం టిప్పుల ద్వారా మట్టిని తరలిస్తున్నారు. ఏపీ 39 యు 4767 నెంబర్ గల టిప్పర్ తగలడంతో గంజనబోయిన శీను అక్కడికక్కడే మృతి చెందారు. కుమారుడు కిషోర్ ఫిర్యాదు మేరకు ఎస్సై హరిబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అనంతరం మృతి దేహాన్ని పోస్టుమార్టం కొరకు మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

పంట పొలాలను కాపాడాలి

- రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా

నవతెలంగాణ-మిర్యాలగూడ

24 గంటలు కరెంటు ఇచ్చి ఎండిపోతున్న పంట పొలాలను కాపాడాలని రైతు సంఘం ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ డీఈ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. సుమారు గంటపాటు ధర్నా నిర్వహించి డిఈ వెంకటేశ్వర్లు కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ సాగర్ ఆయకట్టు ప్రాంతంలో ముఖ్యంగా మిర్యాలగూడ ప్రాంతంలో వేసుకున్నటువంటి మెట్ట, వరి పొలాలు మొత్తం కూడా ఇవాళ నీళ్ల అందక కరెంటు సప్లై సరిగా లేక ఎండిపోతున్నదన్నారు. ప్రతి సంవత్సరం కూడా ఆగస్టు నెలలోనే సాగర్ నీళ్ల విడుదల చేస్తారని, కాబట్టి నీళ్ల వస్తాయని ఆశతో రైతులు వరి



పొలాలు వేసుకున్నారన్నారు కానీ సాగర్ నీళ్ల మరి విడుదల కాకపోవటం వలన కరెంటు మీద ఆధారపడి పంటలను సాగు చేసుకుంటే కరెంట్ సరిగా రాక పోవడంతో పంట పొలాలు ఎండిపోతున్నాయన్నారు. పంట పొట్ట దశలు ఉన్నదని కరెంట్ ఇచ్చి పొలాలను కాపాడలన్నారు. పగలు ఆరు గంటలు, రాత్రి 6 గంటలు ఇస్తున్నారని చెప్పిన రెండు మూడు గంటలు కూడా వచ్చే పరిస్థితి లేదన్నారు. రైతులు కరెంట్ కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. కరెంట్ సరఫరా నిరంతరం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవి నాయక్, వినోద్ నాయక్,చౌగాని సీతారాములు, సైదమ్మ, పాపా నాయక్, ఎర్ర నాయక్, కె. రమేష్, గోవింద్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,పిల్లుట్ల సైదులు, కరిమున్నిసా బేగం, వెంకటయ్య పాల్గొన్నారు.

నల్లగొండ కాదిది.. బంగారు కొండ

- ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నల్లగొండ కాదిది బంగారు కొండ గా మారింది. నల్లగొండ పునర్ నిర్మాణానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు. ప్రగతి నివేదన సభకు ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి సభను విజయవంతం చేసి మేము మీ వెంటే అని మరోసారి చాటి చెప్పారు.అని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాబోయే రోజుల్లో కేటీఆర్ ను దీవించేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నట్లు ప్రగతి నివేదన సభ ద్వారా రుజువైందని తెలిపారు. మూడవసారి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా కెసిఆర్ ప్రమాణస్వీకారం చేస్తారని, మేధావులు, విజ్ఞానులు, ప్రజలు విషయాలని గమనించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రగతి నివేదన సభకు సహకరించిన జిల్లా మంత్రి, ఉమ్మడి జిల్లాకు సంబంధించిన ఎమ్మెల్యేలు, జిల్లా అధికారులు, జిల్లా ఎస్పీ, మున్సిపల్ కమిషనర్, శానిటేషన్,పోలీస్ సిబ్బందికిప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ: విలేకరుల సమావేశం అనంతరం నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 400 మంది కి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఆడబిడ్డల రక్షణ కోసం ప్రతి ఆడబిడ్డకు మేనమామగా ముఖ్యమంత్రి కెసిఆర్ అండదండగా ఉండి వారి వివాహ ఖర్చుల కోసం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు. నేటి వరకు రాష్ట్రవ్యాప్తంగా 1.50లక్షలకు పైగా చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు.



ఉద్యోగులను తీవ్ర నిరాశ పరిచిన పీఆర్‌సీ ప్రకటన

- టాప్రా జిల్లా ప్రధాన కార్యదర్శి పందిరి శ్యాంసుందర్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ప్రకటించిన పీఆర్సీ ప్రకటన ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లను తీవ్ర నిరాశ పరిచిందని టప్రా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు నూకల జగదీష్ చంద్ర, పందిరి శ్యాంసుందర్‌లు అన్నారు. మంగళవారం వారు విలేకర్లతో మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో 2014 వసంవత్సరంలో ప్రకటించిన ఐ.ఆర్ (మధ్యతర భృతి) 27 శాతం ఉంటే, తెలంగాణ రాష్ట్ర ఏర్పడ్డాక ధనిక స్వరాష్ట్రంలో ఐఆర్ 5శాతం ప్రకటించటం పట్ల ముఖ్యమంత్రికి ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల పట్ల ఎలాంటి వైఖరి ఉందో అర్థం చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు కుకుడాల గోవర్ధన్, జిల్లా కోశాధికారి అబ్దుల్ ఖాదర్, రాష్ట్ర కమిటీ సభ్యులు కే .రమేష్ ,వాణిశ్రీ, నల్లగొండ డివిజన్ గౌరవాధ్యక్షులు గుండాల బిక్షమయ్య, అధ్యక్షులు చిలుక సోమయ్య ప్రధాన కార్యదర్శి పరశు రాములు ఉన్నారు.

టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎడ్ల సైదులు స్పందన

ధనిక తెలంగాణ రాష్ట్రం లో ఉద్యోగులకు 5 శాతం ఐ.ఆర్ ప్రకటించడం రాష్ట్ర ఉద్యోగులను, ఉపాధ్యాయులను అవమానించడమే అని టీఎస్ యుటిఎఫ్ నల్గొండ జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు, ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం లు అభిప్రాయపడ్డారు. ఐదు శాతం ఐ.ఆర్. పెంపును నిరసిస్తూ జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయులు పాఠశాలల్లో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపినారు. జిల్లా కేంద్రంలోని యుటిఎఫ్ భవన్ లో మంగళవారం సాయంత్రం ఉపాధ్యాయుల సమావేశంలో వారు మాట్లాడారు. ముఖ్యమంత్రి ఈ విషయాన్ని సమీక్షించి 10 శాతం తగ్గకుండా ఐ ఆర్ ప్రకటించాలని, పెండింగ్లో ఉన్న మూడు డి.ఎ.లను విడుదల చేయాలని, ఈ కుబేర్ లో పెండింగ్ బిల్లులన్నింటినీ, గత పిఆర్సి బకాయాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. తద్వారా మాత్రమే ఉద్యోగ, ఉపాధ్యాయ అభిమానాన్ని పొందగలుగుతారని తెలిపారు. మోసపూరిత చర్యలతో ఉద్యోగులను మోసం చేయలేరని అన్నారు. రాష్ట్రంలో కొన్ని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు ఉద్యోగుల, ఉపాధ్యాయుల ప్రయోజనాలు తాకట్టు పెట్టి ప్రభుత్వానికి వంత పాడటం వల్లనే ఈ పరిస్థితికి కారణమన్నారు. అటువంటి సంఘాలను, నాయకులను ఉద్యోగ, ఉపాధ్యాయులు నిలదీయాలని, ఐదు శాతం ఐ ఆర్ ప్రకటిస్తే హర్షం ప్రకటించడం అంటే నీతిమాలిన చర్య అన్నారు.

దేవరకొండ: ప్రభుత్వం ఊరించి ఊరించి తీవ్ర నిరాశ పరిచే పిఆర్‌సిని ప్రకటించిందని తెలంగాణ పెన్షనర్స్ దేవరకొండ అధ్యక్ష, కార్యదర్శి తాడిశెట్టి నరసింహ, అంకం చంద్రమౌళి అన్నారు. మంగళవారం జరిగిన కార్యవర్గం సమావేశంలో వారు మాట్లాడారు.ఈ సమావేశంలో కోశాధికారి పంగునూరు లింగయ్య,జిల్లా కార్యదర్శి కంచర్ల నారాయణ రెడ్డి, గంగిడి దామోదర్ రెడ్డి, ఆకులపల్లి ఐజాక్, మహమ్మద్ యూసుఫ్ షరీఫ్, పడమటి శాంత కుమారీ, పగిడిమర్రి సత్యమూర్తి, కార్యవర్గం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్: రాష్ట్ర ప్రభుత్వం మధ్యంతర భృతి కేవలం 5శాతం మాత్రమే ప్రకటించడాన్ని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ, టీఎస్ యుటిఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మొహమ్మద్ రఫీ ,అల్లం శంకర్‌లు తీవ్రంగా వ్యతిరేకించారు. మంగళవారం సాయంత్రం శాలిగౌరారంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సమావేశంలో జిల్లా స్టడీ సర్కిల్ ప్రతినిధి రాగి రాకేష్ కుమార్, టిఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి యాట మధుసూదన్ రెడ్డి,మండల అధ్యక్ష, కార్యదర్శులు టి.నర్సింహమూర్తి, కె.శ్రీనివాస్ నాయకులు పి.తిరుమలయ్య, శంకరయ్య, రాజేందర్ రెడ్డి, పుట్ట రాములు, సి హెచ్.యశోద, పి.జయసాగర్, ఎస్. చక్రపాణి, కే.రవికుమార్, సిహెచ్. కిషోర్, రామకృష్ణారెడ్డి, లింగారెడ్డి, రాములు, యాదగిరి, గోవర్ధన్, మల్లేష్, శ్రీను,శ్రీనివాసులు, అల్లావుద్దీన్, సైదులు, శ్రీహరి పాల్గొన్నారు.

మర్రిగూడ: రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ,ఉద్యోగ సంఘాలతో చర్చించకుండా ఏక పక్షంగా కేవలం 5% మే మధ్యంతర భృతి ప్రకటించటాన్ని నిరసిస్తూ మంగళవారం మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ మర్రిగూడ ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేయడం జరిగినది.ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కృష్ణారెడ్డి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్,అంజయ్య,ఉపాధ్యాయులు పి.వెంకట్ రెడ్డి, డి.సుందరయ్య,ఎండి .సలీం,జి.ఏడుకొండలు, కే.ఉపేందర్, కే. శ్రీనయ్య, టి. మంజుశ్రీ, హైమావతి, శ్రీలత, హేమలత,సుధారాణి, మృణాళిని, నాగరాజు,వెంకటేశ్వర్లు, సులేమాన్ తదితరులు పాల్గొన్నారు.

అజయ్ మిశ్రాను మంత్రి పదవి నుండి భర్తరఫ్ చేయాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

లకింపూర్ కేరిలో రైతులు, విలేకరి మరణానికి కారణమైన మంత్రి అజయ్ కుమార్ మిశ్రాను మంత్రి పదవి నుంచి తొలగించాలని సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం బ్లాక్ డే నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు ఎంసిపిఐయూ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వస్కుల మట్టయ్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వామపక్షాల నాయకులు కందుకూరి రమేష్, పేలప్రోలు శ్రీనివాస్ గోవింద్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బిల్లా కనకయ్య, లింగ నాయక్, కరుమునిసా, సూర్యం సైదమ్మ పాల్గొన్నారు.



మిర్యాలగూడలో...

వామ పక్షాలు ఆధ్వర్యంలో.. మంత్రి అజయ్ కుమార్ మిశ్రాను మంత్రి పదవి నుంచి తొలగించాలని వామపక్షాల ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి బ్లాక్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు ఎంసిపిఐయూ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వస్కుల మట్టయ్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వామపక్షాల నాయకులు కందుకూరి రమేష్, పేలప్రోలు శ్రీనివాస్ గోవింద్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బిల్లా కనకయ్య, లింగ నాయక్, కరుమునిసా, సూర్యం సైదమ్మ పాల్గొన్నారు.

చిట్యాల టౌన్: రైతులు, విలేకరి మరణానికి కారణమైన కేంద్ర మంత్రి అజయ్ కుమార్ మిశ్రాను మంత్రి వర్గం నుండి తొలగించి, రైతులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ డిమాండ్ చేశారు. చిట్యాల మండల కేంద్రంలో మంగళవారం తెలంగాణ రైతు సంఘం, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిపిన నిరసన కార్యక్రమం లో పాల్గొని మాట్లాడారు. అనంతరం ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రూరల్ మండల కార్యదర్శి అరూరి శ్రీను, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐతరాజు నర్సింహా, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు నారబోయిన శ్రీనివాసులు, సిపిఎం మండల నాయకులు శీలా రాజయ్య, రైతు సంఘం మండల అధ్యక్షులు లడే రాములు, వివిధ ప్రజా సంఘాల నాయకులు ఐతరాజు యాదయ్య, లోడె విష్ణుమూర్తి, సుర్కంటి బుచ్చి రెడ్డి, కట్ట వెంకటేశం, పసుపులేటి వెంకటేశం పాల్గొన్నారు.

నకిరేకల్: ఏఐకేఎస్ ఆధ్వర్యంలో మంగళవారం నకిరేకల్ పట్టణంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కందాల ప్రమీల మాట్లాడారు. నలుగురు యువ రైతులు, ఒక విలేకరి చావుకు కారణమైన వ్యక్తిని కేంద్ర ప్రభుత్వం బర్తరఫ్ చేయాలన్నారు.

104 ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

వైద్య ఆరోగ్యశాఖలో 104 కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో 104 ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని జిల్లా వైద్యా ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్షను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ 2008లో జిల్లా సెలక్షన్ కమిటీ ద్వారా రూల్ ఆఫ్ రిజర్వేషన్ రోస్టర్ పద్ధతిలో కాంట్రాక్టు ఉద్యోగులుగా ఎంపికై సేవలందిస్తున్న వీరిని వెంటనే క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని ఏజెన్సీ విధానాన్ని రద్దుచేసి ట్రెజరీ ద్వారా నెలనెలా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. హెల్త్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 104 ఉద్యోగుల క్రమబద్ధీకరణ జరిగే వరకు దశలవారీగా పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. అక్టోబర్ 3 నుండి 6 వరకు రిలే నిరాహార దీక్షలు అనంతరం ఏడున చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు.



తదుపరి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కార్యాచరణ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, 104 కాంట్రాక్టు ఉద్యోగులు శ్రావణ్ కుమార్, మజీద్ అలీ, శివ, చరణ్, స్వప్న, వెంకటయ్య, సునీత, కళ్యాణి, లావణ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

అంగన్వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ, ఏఐటీయూసీ జేఏసీ ఆధ్వర్యంలో మంగళవారం పొర్లుదండాలు చేసి నిరసన తెలిపారు. వీరికి సీఐటీయూ ఏఐటియూసి కాంగ్రెస్ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అంగన్వాడీల డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహా కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి తిరుపతి రామ్మూర్తి ఏఐటీయూసీ నాయకులు వెంకటేశ్వర్లు కాంగ్రెస్ నాయకులు బెజ్జం సాయి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తమ్ముడబోయిన అర్జున్, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు బొందు పార్వతి, మల్లీశ్వరి, ప్రమీల, అరుణ, స్వరాజ్యం లక్ష్మీ సైదా,రాశిధ, రాణి తదితరులు పాల్గొన్నారు.



మిర్యాలగూడలో..

మర్రిగూడ: అంగన్వాడీ ఉద్యోగుల డిమాండ్స్ న్యాయమైనవే అని తక్షణమే ప్రభుత్వం వాటిని పరిష్కరించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని అంగన్వాడీ ఉద్యోగులు,ఆశా వర్కర్లు నిర్వహిస్తున్న సమ్మెకు సంఘీభావం తెలిపి మాట్లాడారు.ప్రభుత్వం వారి డిమాండ్లను పరిష్కరించకుండా నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని కార్మికులతో పెట్టుకున్న ప్రభుత్వాలు కాలగర్భంలో కలిసిపోయాయని ప్రభుత్వం గత చరిత్రను తెలుసుకోవాలని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఈదుల బిక్షం రెడ్డి, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి చెల్లం పాండురంగారావు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు బూడిద సురేష్, అంగన్వాడీ ఉద్యోగులు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి: అంగన్వాడీలు చేపట్టిన సమ్మె మంగళవారానికి 23వ రోజుకు చేరుకుంది. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన వంట కార్మికులు తమ పెండింగ్ బిల్లును విడుదల చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని చేపట్టిన సమ్మె కూడా 14వ రోజుకు చేరుకుంది. సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరి రావులు ఈ సమ్మె శిబిరాలను సందర్శించి అంగన్వాడీలకు, మధ్యాహ్న భోజన వంట కార్మికులకు పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అంజాచారి, జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఆరెకంటి రాధాకృష్ణ, విద్యార్థి సంఘ నాయకుడు వట్టికోట శ్రీకాంత్, అంగన్వాడి జిల్లా ఉపాధ్యక్షులు, వి రమాదేవి, సరిత, అంజలి, యాదమ్మ, శోభ, నిర్మల, రమణ, స్వరాజ్యం, వీణ, వెంకటమ్మ, పద్మ, భిక్కమ్మ, విజయ, లక్ష్మి, అలివేలు, లలిత, కౌసల్య, యాదమ్మ, పద్మ, శారద, పుళ్ళమ్మ, విఘ్నేశ్వరి, జయమ్మ, వీణ, శోభారాని, రజిత, సులోచన తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ: కాంగ్రెస్ మునుగోడు నియోజకవర్గ ఇంచార్జ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి మంగళవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ఎదుట అంగన్వాడీలు నిర్వహిస్తున్న సమ్మెకు సంఘీభావం తెలిపి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ముద్దం నరసింహ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ నక్క తిరుపతయ్య, ఉపాధ్యక్షులు వెన్నమనేని సుధాకర్ రావు, ప్రధాన కార్యదర్శి సిద్దాపురం జంగయ్య,బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు జైపాల్ రెడ్డి,ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ సిరిపంగి శ్రీనివాస్, శ్రీను నాయక్, కొట్టం శ్రీనివాస్, అంగన్వాడి ఉద్యోగులు, ఆశా వర్కర్లు, కాంగ్రెస్ కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

చలో హైదరాబాద్‌కు తరలిన మున్సిపల్ కార్మికులు

నవతెలంగాణ-చిట్యాల టౌన్

మున్సిపల్ కార్మికుల యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం చలో హైదరాబాద్ కార్యక్రమానికి సిఐటియు నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు నారబోయిన శ్రీనివాస్ జెండా ఊపి చిట్యాలలో ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్రం వస్తే కాంట్రాక్ట్ ,ఔట్సోర్సింగ్, ప్రతి ఒక్కరిని రెగ్యులర్ చేస్తామని తెలంగాణ ఉద్యమంలో ఉద్యోగ కార్మికులను ఉద్యమంలో పాల్గొనాలని పిలుపునిస్తే కార్మికులంతా మన రాష్ట్రం మనకు వస్తే మన ఉద్యోగాలు మనకు వస్తాయని ఉద్యమంలో పెద్ద ఎత్తున భాగస్వామ్యమై తెలంగాణ రాష్ట్ర సాధన కోసం



ప్రతి ఒక్కరు భాగస్వాములై తెలంగాణను సాధించుకున్న తర్వాత కేసీఆర్ కుటుంబ సభ్యులు ప్రయోజనం పొందుతున్నారే తప్ప కార్మికులకు కనీస వేతనం పర్మినెంట్ చేయడం లాంటి విషయాలలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని అన్నారు. ప్రభుత్వం దిగిరాని పక్షంలో పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్తంగా సమ్మెకు సన్నద్ధం కావాలని కార్మికుల యొక్క శక్తి పాలక ప్రభుత్వాలకు కనువిప్పు కావాలని కార్మికులంతా ముక్కకంఠంతో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కార్యదర్శి రుద్రవరం నరసింహ, పాల లక్ష్మయ్య,బాకీ అండాలు, ముత్తయ్య, మనమ్మ, మేడి శోభ, లావణ్య, జ్యోతి, సైదులు పాల్గొన్నారు.

చేనేత కార్మికుల నిరసన

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

చేనేత పరిశ్రమ పట్ల కేంద్ర ప్రభుత్వ బుద్ధి మార్చాలని కోరుతూ మంగళవారం చేనేత కార్మికులు నల్లగొండ పట్టణంలోని రామగిరిలోని గాంధీ విగ్రహానికి దారం చిట్టీల దండలు వేసి, అనంతరం వినతి పత్రాన్ని అందజేసి తమ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ మాట్లాడారు. మహాత్మా గాంధీ కన్న కలలను, కల్లలు చేసి మోడీ ప్రభుత్వం చేనేత పరిశ్రమను పూర్తిగా నిర్వీర్యం చేసిందన్నారు. చేనేతపై జీఎస్టీ భారం తీవ్రంగా ఉందన్నారు. ఎంతో ప్రతిభ, నైపుణ్యం కలిగిన చేనేత కళాకారులు దేశంలో ఉండగా జాతీయ జెండాలను, విదేశాల నుండి తెప్పించిన ఘనత, మోడీ ప్రభుత్వానికి దక్కిందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర నాయకులు మిర్యాల యాదగిరి, తెలంగాణ చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కందగట్ల గణేష్, వృత్తి సంఘాల నియోజకవర్గ కన్వీనర్ కొండ ఎంకన్న, చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకులు కర్నాటి శ్రీరంగం, రాపోలు వెంకన్న, వాలుగొండ మధు, గంజి బిక్షమయ్య పాల్గొన్నారు.



మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలి

- కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బొట్టు శివకుమార్

నవతెలంగాణ-చండూరు

మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు నిర్ణయించి అమలు చేయాలని. కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బొట్టు శివకుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పరిష్కారానికై నిరవధిక సమ్మె మంగళవారానికి 6వ రోజు చేరింది. చండూరు మండల కేంద్రంలో స్థానిక చౌరస్తా లో మధ్యాహ్న భోజన కార్మికులు చేస్తున్న సమ్మె కు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ జేరిపోతుల ధనంజయ గౌడ్, ఇరిగి ముత్యవాని, కల్లెడ్ల పుష్పలత, సోనగంటి రూప, కట్ట ఇందు, పల్లె కవిత, వల్లూరి మాధవి, కదారి లక్ష్మమ్మ, మరియమ్మ, సుగుణమ్మ పాల్గొన్నారు.



కొత్త జిల్లా ఏర్పాటు ఉద్యమంలో కదం తొక్కిన విద్యార్థులు

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడను జిల్లాగా ఏర్పాటు చేయాలంటూ చేస్తున్న ఉద్యమంలో భాగంగా మంగళవారం మిర్యాలగూడ జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో స్థానిక ఎన్టీఆర్ మున్సిపల్ కాంప్లెక్స్ వద్ద ఏర్పాటు చేసిన నిరవధిక నిరాహార దీక్ష మంగళవారం మూడవ రోజుకు చేరుకుంది. దీక్షలను జిల్లా సాధన సమితి నాయకులు దాసరాజు జయరాజు, జోసెఫ్ ప్రారంభించారు. ఈ ఉద్యమానికి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు కేఎల్ఎస్ జూనియర్ కళాశాల విద్యార్థులు ర్యాలీగా వచ్చి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఉద్యోగుల సంక్షేమ సంఘం నల్గొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాదుగుల శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు జోసెఫ్, సామజిక తెలంగాణ ప్రధాన కార్యదర్శి దాసరాజు జయరాజు, సైదులు పాల్గొన్నారు. రిలే నిరాహార దీక్షలో కూర్చున్న వారు.. యాదవ సంఘం డివిజన్ ప్రధాన కార్యదర్శి చేగొండి మురళీ యాదవ్, బంటు కవిత, లైట్ మోటర్ వెహికల్ డ్రైవర్స్ అసోసియేషన్ నాయకులు గోప,రాంబాబు నాయక్, పట్టేటి వెంకన్న, వసీం, అజ్గర్‌అలీ, శ్రీనివాస్ రాజు, రసూల్, శేయినిస్ కుమార్ కూర్చున్నారు.

ఎంబీబీఎస్ విద్యార్థినికి ఎంపీ కోమటిరెడ్డి రూ.లక్ష సాయం

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

ఎంబీబీఎస్ విద్యార్థినికి భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మంగళవారం రూ.1 లక్ష సాయం చేశారు. పట్టణంలోని 13వ వార్డుకు చెందిన కాశమల్ల నేష్మా ఎంబిబిఎస్ సీటు సాధించింది.ఫీజు చెల్లించడానికి డబ్బులు లేకపోవడంతో ఎంపీ కోమటిరెడ్డిని ఆశ్రయించింది.దీంతో ఎంపీ కోమటిరెడ్డి ఆ విద్యార్థినికి రూ.1లక్ష ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, జడ్పిటిసి వంగూరు లక్ష్మయ్య,13 వార్డు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ కార్మికుల జీతాలు చెల్లించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

మిషన్ భగీరథ లో పనిచేస్తున్న కార్మికుల పెండింగ్ వేతనాలు తక్షణమే విడుదల చేయాలని కార్మికులు ఆందోళన చేశారు మండలంలోని అవంతిపురం ట్రీట్మెంట్ ప్లాంట్ వద్ద కార్మికులు రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేశారు కార్మికుల ఆందోళనకు కాంగ్రెస్ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గత ఆరు నెలలుగా మిషన్ భగీరథ కార్మికులకు జీతాలు ఇవ్వకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు ఇచ్చే అరకొర జీతాలతో కుటుంబాలను పోషించుకుంటున్నారని పైగా నెలల తరబడి జీతాలు ఇవ్వకపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారిందన్నారు తక్షణమే పెండింగ్ వేతనాలు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు మిషన్ భగీరథ కార్మికుల జీతాలు పెంచి ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తమ్మడబోయిన అర్జున్, బెజ్జం సాయి, సిద్ధి నాయక్, వెంకటేష్ గౌడ్, అబ్దుల్లా శరత్, విష్ణు, ఇమ్రాన్ మిషన్ భగీరథ కార్మికులు వేణు నాయక్, రవి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

నేడు చండూర్ ఆర్డీవో కార్యాలయం ప్రారంభం

నవతెలంగాణ - చండూర్

స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదురుగా ఉన్న శ్రీ శక్తి భవనంలో నూతన చండూర్ ఆర్డీవో కార్యాలయాన్ని అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. బుధవారం విద్యుత్ శాఖ మంత్రివర్యులు గుంత కండ్ల జగదీష్ రెడ్డి ప్రారంభం చేయనున్నట్లు మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన కార్యాలయం పరిశీలించి అన్ని ఏర్పాట్లు పరిశీలించారు. ఆయన వెంట మండల అధ్యక్షుడు బొమ్మరబోయిన వెంకన్న, పట్టణ అధ్యక్షుడు బూతురాజు దశరథ, మునుగోడు ఆర్డీవో దామోదర్ రావు, తహసిల్దార్ రవీందర్ రెడ్డి, కౌన్సిలర్లు కోడి వెంకన్న అన్నపర్తి శేఖర్ కోంఢ్రి యాదయ్య పాల్గొన్నారు.

పేదింటి ఆడబిడ్డల మేనమామగా కేసీఆర్

నవతెలంగాణ-మిర్యాలగూడ

పేదింటి ఆడబిడ్డల మేనమామగా కేసీఆర్ నిలిచారని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు అన్నారు. మంగళవారం స్థానిక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో మిర్యాలగూడ పట్టణం మండలం స్థాయిలో 201 మందికి మంజూరైన కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. పేదింటి ఆడపిల్లల వివాహాల కోసం కెసిఆర్ ఆర్థిక సహాయం అందజేస్తున్నారు. ఈ పథకం ద్వారా ఎంతోమంది పేద ఆడపిల్లల పెళ్లిళ్లు ఎలాంటి ఇబ్బంది లేకుండా జరగాయన్నారు. పేదలు కేసీఆర్ కు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆగ్రోస్ కార్పొరేషన్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్ వైస్ చైర్మన్ కుర్ర విష్ణు మార్కెట్ కమిటీ చైర్మన్ ఛైరం బుచ్చయ్య మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్ డీసీఎంఎస్ వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి మార్కెట్ వైస్ చైర్మన్ వీర కోటిరెడ్డి కౌన్సిలర్లు సర్పంచులు ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

'పేదల సంక్షేమమే సీఎం కేసీఆర్ లక్ష్యం'

నవతెలంగాణ-కేతెపల్లి

పేదల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కెసిఆర్ ప్రభుత్వం పనిచేస్తున్నదని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మంగళవారం కేతపల్లి లోని జ్యోతి ఫంక్షన్ హాల్ లో మండలంలోని 354 మందికి గృహలక్ష్మి పథకం లబ్దిదారులకు ప్రొసీడింగ్ పత్రాలను పంపిణీ చేసి మాట్లాడారు. అనంతరం 18 మందికి కల్యాణ లక్ష్మి చెక్కులను, ఆడపడుచులకు బతుకమ్మ చీరలను.., మండలంలోని అన్ని పాఠశాలలో విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్ ను అందజేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల ప్రదీప్ రెడ్డి, జడ్పీటీసీ బొప్పని స్వర్ణలత, సురేష్, మార్కెట్ వైస్ చైర్మన్ పోగుల నర్సింహా, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చల్ల కృష్ణ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మారం వెంకట్ రెడ్డి వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పీఆర్సీ కమిటీ ఏర్పాటుకు స్వాగతం

సూర్యాపేట: రాష్ట్ర ప్రభుత్వం వేతన సవరణ కమిటీని నియమించడాన్ని స్వాగతి స్తున్నట్లు ఐదు శాతం మధ్యంతర భృతి మాత్రమే ప్రకటించడాన్ని వ్యతిరేకిస్తున్నట్టు ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ జిల్లా నాయకులు నన్నెబోయిన సోమయ్య, పేరం ముత్తయ్య , రేపాక లింగయ్య,ఏ. శ్రీనివాస్, సిరికొండ అనిల్‌కుమార్, సీహెచ్.భిక్షం, బొల్లెద్దు వెంకటేశ్వరరావు లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆరు నెలల్లో రిపోర్టు తెప్పించి అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉందని పేర్కొన్నారు.గతంలో తెలంగాణ మొదటి పీఆర్సీ మూడు నెలలలో నివేదిక సమర్పించాలని కోరినప్పటికీ రెండు సంవత్సరాల కాలం పట్టిందని ఆ కారణంగా ఉద్యోగులు ,ఉపాధ్యాయులు 21 నెలల ఆర్థిక నష్టాన్ని భరించారని తెలిపారు. మధ్యంతర భృతి (ఐఆర్) కేవలం 5శాతం మాత్రమే ప్రకటించడం ఉపాధ్యాయ ఉద్యోగులకు ఊహకందని అంశంగా తీవ్రమైన అసంతృప్తి వ్యక్తం చేస్తున్నామని పేర్కొన్నారు.ప్రకటన విడుదల చేసిన వారిలో రైతు సంఘం నాయకులు బత్తుల సోమయ్య, గజ్జల శ్రీనివాస్‌రెడ్డి,తొట్ల అన్వేష్,బోనగిరి శ్రీకాంత్,పంతం వెంకన్న, నగేష్, జటంగి లింగయ్య, బద్దం సుధీర్‌రెడ్డి, కూసు వెంకన్న పాల్గొన్నారు.

ఏఎస్ఐ మల్లేశ్‌కు ఎస్ఐగా పదోన్నతి

- మల్లేశ్‌ను అభినందించిన డీఎస్పీ ప్రకాష్



నవతెలంగాణ-కోదాదరూరల్

పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్సైగా విధులు నిర్వహిస్తున్న మల్లేశ్ ఎస్సైగా పదోన్నతి పొందారు.ఈ సందర్భంగా మంగళవారం ఎస్సైగా పదోన్నతి పొందిన మల్లేశ్ డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ ప్రకాష్‌ను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా మల్లేశ్‌ను డీఎస్పీ అభినందించారు. త్వరలో మల్లేశ్ ఎస్సైగా పోలీస్‌స్టేషన్‌కు ఎలాట్ కానున్నారు.ఈ సందర్భంగా మల్లేశ్‌ను తోటి సిబ్బంది, ప్రజాప్రతినిధులు, మిత్రులు,బంధువులు అభినందించారు.



రైతులకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్

రైతాంగ పోరాటంతో దిగొచ్చిన ప్రధానిమోడీ అనేక విషయాలలో లిఖితపూర్వక వాగ్దానం చేశాడని, వాటిని వెంటనే అమలు చేయాలని రైతుసంఘం రాష్ట్ర కమిటీసభ్యులు పల్లె వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం ఆ సంఘం ఆధ్వర్యంలో బ్లాక్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం దొడ్డి దారిన తీసుకొచ్చిన మూడు నల్ల చట్టాలను రద్దు చేయాలని 14 నెలల పాటు సాగిన పోరాటం చరిత్రలో నిలిచిపోయిందన్నారు. రైతులకు మద్దతు ధర చట్టం చేయాలని, రైతులపై పెట్టిన కేసులు ఎతివేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌలుదారుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు దుగ్గి బ్రహ్మం, వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోసనబోయినహుస్సేన్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను, రైతుసంఘం నాయకులు చింతకుంట్ల వీరయ్య,జక్కుల వెంకటేశ్వర్లు,చిన్నం వీరమల్లు,శీలంవెంకన్న, పంగావెంకటి,వల్లపుదాసు శ్రీను,చౌడం నాగేశ్వరరావు,నూరేపల్లి ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల: లికింపూర్ కేరిలో రైతులు,విలేకరి మృతికి కారణమైన అజయ్‌కుమార్‌మిశ్రాను మంత్రివర్గం నుండి తొలగించాలని రైతుసంఘం మండలకార్యదర్శి మండలకార్యదర్శి పాతూరి శ్రీనివాస్ డిమాండ్‌చేశారు. పట్టణంలో ఆ సంఘం ఆధ్వర్యంలో బ్లాక్ డే నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నీలారామ్మూర్తి, దోరేపల్లి వెంకటేశ్వర్లు, కాసాని వెంకన్న, కోదాటి సైదులు, గుర్రం యేసు, జూకూరి రామనాథం, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మునగాల : లికింపూర్ కేరిలో రైతులు,విలేకరి మృతికి కారణమైన అజయ్‌కుమార్‌మిశ్రాను మంత్రివర్గం నుండి తొలగించాలని పలువురు రైతులు డిమాండ్ చేశారు.మండలంలోని కొక్కిరేణిలో రైతు సంఘం ఆధ్వర్యంలో బ్లాక్ డే నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) గ్రామ శాఖ కార్యదర్శి నందిగామసైదులు, రైతుసంఘం కార్యదర్శి రావులపెంట వెంకన్న,ఉపసర్పంచ్ రావులపెంటబ్రహ్మం, సింగిల్విండో డైరెక్టర్ నిడిగొండ శంభయ్య, డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు వట్టెపు చిన్నసైదులు, గురుమూర్తి, సైదులు, వెంకన్న, రావులపెంట సైదులు, తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : లకింపూర్ కేరిలో రైతుల చంపిన ఘటనకు నిరసనగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఇందిరా సెంటర్లో కేంద్ర ప్రభుత్వ కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌలు రైతుల సంఘం రాష్ట్రప్రధాన కార్యదర్శి సూర్యనారాయణ, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్,నాయకులు ఎల్లావుల రమేష్, పొనుగుపాటి వాసుదేవరావు, పున్నయ్య, ఇందిరాల వెంకటేశ్వర్లు,బి.గోపి, చల్లా లక్ష్మీనారాయణ, తమ్మిశెట్టి నాగరాజు, పండుగ వెంకయ్య, జక్కుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మోతెకు చేరిన బతుకమ్మ చీరలు

నవతెలంగాణ-మోతె

రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం దసరా పండుగ సందర్భంగా మహిళలకు ఇచ్చే బతుకమ్మ చీరలు మంగళవారం మండలపరిషత్ కార్యాలయానికి చేరాయి.ఈ సందర్భంగా ఎంపీడీవో వెంకటాచారి మాట్లాడుతూ బుధవారం ఆయా గ్రామాల సర్పంచులకు పంపిణీ చేస్తామన్నారు.

పిచ్చమ్మ మృతి బీఆర్ఎస్‌కు తీరని లోటు

నవతెలంగాణ-గరిడేపల్లి

మండలపరిధిలోని ఉన్న పొనుగోడు గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ వార్డు సభ్యురాలు చామకుర్తి పిచ్చమ్మ ఆకస్మిక మరణం బీఆర్ఎస్‌కు తీరని లోటని ఆ పార్టీ మండల అధ్యక్షులు గుగులోతు కృష్ణానాయక్ అన్నారు. పిచ్చమ్మ మృతి పట్ల గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మంగళవారం ఆయన మృతురాలి మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పెండెం శ్రీనివాసగౌడ్, సర్వారం పీఎసీఎస్ చైర్మెన్ వీరంరెడ్డి, శంభిరెడ్డి, మాజీ మండల అధ్యక్షులు ముచ్చపోతుల కృష్ణ, ఎంపీటీసీ మేళ్లచెర్వు వెంకటరమణ, సీనియర్ నాయకులు రామ్, సైదులు, నట్టే సైదయ్య, గ్రామ నాయకులు పాల్గొన్నారు.



రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గద్దె దించుతాం

నవతెలంగాణ-నేరేడుచర్ల

నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించకపోతే రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గద్దె దించుతామని ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ధర్మేంద్ర ,సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్‌రెడ్డి పిలుపునిచ్చారు.అఖిల భారత యువజన సమాఖ్య సూర్యాపేట జిల్లా 2వ మహాసభలు నేరేడుచెర్ల వ్యవసాయ మార్కెట్‌యార్డ్‌లో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను అధ్యక్షతన మంగళవారం జరిగాయి.ఈ కార్యక్రమంలో ఉస్తెల సృజన, యల్లావుల రాములు ,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ధూళిపాళ ధనుంజయ నాయుడు, బద్దం కృష్ణారెడ్డి, మేకల శ్రీనివాస్,యల్లంల యాదగిరి, పోకల వెంకటేశ్వర్లు,పాలకూరి బాబు దేవరం మల్లీశ్వరి, చేపూరి కొండలు, యల్లబోయిన సింహాద్రి, రావుల సత్యం, ఏ లక్ష్మి, కత్తి శ్రీనివాసరెడ్డి,గుండు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

పీఆర్సీ బకాయిలు పూర్తిగా చెల్లించాలి

నవతెలంగాణ-ఆత్మకూర్‌ఎస్

తేదీ 3 10 2023 రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్లకు 5 శాతం ఐర్‌ను ప్రకటించడం అసంతృప్తిగా ఉందని ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మండల అధ్యక్ష కార్యదర్శులు కరుణాకర్‌రెడ్డి,చిలక రమేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యోగ సంఘాలతో చర్చలు జరిపి, 10 శాతం ఐఆర్ ఇస్తారని ఎదురుచూస్తున్నారన్నారు.ఉద్యోగులకు ఆశాభంగం కలగకుండా గత పీఆర్సీ బకాయిలు ఇంకా పూర్తిగా చెల్లించలేదన్నారు.రెండు డీఏలను వెంటనే విడుదలచేయాలని కోరారు.

గృహలక్ష్మీ పథకమా.. బీఆర్ఎస్ నేతల ఇళ్ల పథకమా...?



నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

తెలంగాణ ప్రభుత్వం ఇళ్లు లేని ప్రతి పేదవాడికి ఇంటి నిర్మాణం కోసం రూ.3 లక్షల ఆర్థికసహాయం చేస్తామని ప్రకటించిన విషయం అందరికీ తెలిసిందే.గత నెలలో గృహలక్ష్మీ పథకానికి దరఖాస్తుకు నోటిఫికేషన్ విడుదల చేసింది.దీంతో జిల్లావ్యాప్తంగా అన్ని గ్రామాలలోని ప్రజలు గృహలక్ష్మీ పథకానికి తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు.ఆత్మకూరు (ఎస్) మండలవ్యాప్తంగా 30 గ్రామ పంచాయతీల నుండి దరఖాస్తు చేసుకున్నారు. అనంతరం లబ్దిదారుల ఎంపిక కోసం పంచాయతీ కార్యదర్శులకు దరఖాస్తు కాగితాలను అప్పజెప్పారు.రాజకీయ జోక్యం లేకుండా గ్రామాలలో ఇళ్లు లేని నిరుపేదలను ఎంపిక చేయాల్సి ఉండగా అలా చేయకుండా అధికార పార్టీ నాయకులకు, వ్యవసాయ భూములు, ఇండ్లు ఉన్న వారిని ఎంపిక చేశారు.

మండలంలో 30 గ్రామ పంచాయతీలు ఉన్నాయి దాదాపుగా అన్ని గ్రామపంచాయతీలలో అధికార పార్టీ నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు,బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు తమతమ బంధువులకు, అనుచరులకు, అధికార పార్టీలో ఉన్న వారిని మాత్రమే లబ్దిదారులుగా ఎంపిక చేశారని మండలప్రజలు ఆరోపిస్తున్నారు.ఈ విషయమై కొత్తతండా, పాతర్లపహాడ్,నెమ్మికల్, ఇతర గ్రామాలలో ప్రజలు పెద్దఎత్తున గత శనివారం నిరసన వ్యక్తం చేసి అధికార పార్టీ నాయకులను ప్రశ్నించారు. ఆత్మకూరు ఎస్ గ్రామ పంచాయతీలలో సోమవారం పంచాయతీ కార్యదర్శిని ప్రజలు నిలదీశారు.

అన్ని గ్రామాలలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు నిర్మించకపోగా వచ్చిన గృహలక్ష్మీ పథకం అధికార పార్టీ నాయకులు అవకతవకలకు పాల్పడడం దారుణమైన విషయం. ఇకనైనాఉన్నత అధికారులు జోక్యం చేసుకొని అధికార పార్టీ నాయకులకు కాకుండా నిజమైన అర్హులను ఎంపిక చేసి మంజూరు పత్రాలు ఇవ్వాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా నిర్వహించాలి
సీఐటీయూ మండలకన్వీనర్-యాతాకుల వెంకన్న



రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తున్న గృహలక్ష్మీ పథకం ఇళ్లను అర్హులైన పేదలకు ఇవ్వాలి.ఇళ్ల ఎంపికలో రాజకీయ జోక్యాన్ని నివారించాలి. అధికారులు అధికార పార్టీ నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గడం దుర్మార్గం. అర్హులైన పేదలకు గృహలక్ష్మీ ఇళ్లు ఇవ్వకుంటే ప్రజాఉద్యమాలు నిర్వహిస్తాం.

అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శం

నవతెలంగాణ-చింతలపాలెం



ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శమని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని వజినేపల్లి గ్రామంలో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9 ఏండ్లుగా గ్రామాలు అన్ని రంగాల్లో సమగ్రంగా అభివృద్ధి చెందాయని, ఇంటింటికి సురక్షితమైన తాగు నీరు,ప్రతీ పేదింటి ఆడబిడ్డకు పెళ్లికానుకగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ 1,00,116 రుపాయలు ఇస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణని, రైతులకు 24గంటల నాణ్యమైన కరెంట్ అందించి, అన్నపూర్ణ రాష్ట్రంగా మార్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దేన్నారు.వజినేపల్లి గ్రామంలో 10 లక్షల రూపాయలతో నిర్మాణ పనులకు భూమి చేసి, 10 లక్షల రూపాయలతో నిధులతో 10 కరెంటు స్తంభాలు, 1 ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు కోసం భూమి పూజ చేశారు. ఆ తర్వాత గుడి మల్కాపురం గ్రామంలో సర్పంచ్ పెరుగు పద్మ సుబ్బారావు ఆధ్వర్యంలో క్రీడాకారులకు క్రికెట్ కిట్ క్రీడా వస్తువులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న మధ్యాహ్నభోజన కార్మికుల సమ్మె



నవతెలంగాణ-మఠంపల్లి

మండలకేంద్రంలో మధ్యాహ్న భోజనం కార్మికుల సమ్మెలో భాగంగా మంగళవారం మోకాళ్ల మీద నిలబడి మధ్యాహ్నభోజన కార్మికులు నిరసన తెలిపారు.తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం)మండల కార్యదర్శి మాలోతు బాలు నాయక్,సీఐటీయూ మండల కన్వీనర్ సయ్యద్ రన్‌మియా, శాంతకుమారి, ధనమ్మ,లచ్చీరాం, గోవిందమ్మ, సాలమ్మ, సత్యవతి,కొమ్ముపద్మ,పిల్లి లక్ష్మీ,భద్రమ్మ,శాంత,పుష్ప,సోమల జాన్ తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌టౌన్ : మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మెకు సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు ఎల్లావుల సూరమ్మ, పిల్లుట్లలక్ష్మీ, జక్కులనాగమణి, సత్యవతి, విశాలాంధ్ర, లక్ష్మీ, వరలక్ష్మీ, లక్ష్మీ పద్మ సామ్రాజ్యం, వెంకటమ్మ, సావిత్రి,వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

మునగాల : మండలకేంద్రంలోని ఎంఈఓ కార్యాలయం ఎదుట కార్మికుల సమ్మెకు సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చెరుకు ఏకలక్ష్మీ మద్దతు తెలిపి మాట్లాడారు.మధ్యాహ్నభోజన కార్మికులకు నెలకు కనీసవేతనం రూ.26 వేలివ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం,మధ్యాహ్న భోజన కార్మి క సంఘం మండల అధ్యక్షురాలు ధనమ్మ, కార్యదర్శి బచ్చలకూర మంగమ్మ, కె.సరోజన,నాగమ్మ లింగమ్మ, బొందమ్మ, జె.సైదమ్మ, సుభద్ర, సరోజన, రంగమ్మ,నర్సమ్మ, కె.ప్రమీల, ధనలక్ష్మి, అరుణ, సువార్త, డి.లక్ష్మి, ఖాజాబీ, సైదమ్మ,వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

గరిడేపల్లి : మండల కేంద్రంలోని మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ నాయకులు ఎస్‌కె యాకూబ్ డిమాండ్ చేశారు.సమ్మెలో భాగంగా కార్మికులు ఎంఎస్ భవనం నుండి ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నాగమణి, పద్మ, అంజయ్య, విజయ, రాజ్యం, సూరంబమ్మ, స్వరూప, నిర్మల, నాగమ్మ, మాధవి పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : మండల కేంద్రంలోని మానవ వనరుల కార్యాలయం మధ్యాహ్న భోజన వంట కార్మికులు మంగళవారం మోకాళ్లపై నిలుచుని తమ నిరసనను తెలిపారు. పాఠశాలల్లో ఇతరులకు రోజువారి కూలీ ఇచ్చి వంట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని తమ పెండింగ్ వేతనాలను మాత్రం విడుదల చేయడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు చెరుకుపల్లి ధనలక్ష్మి, సరస్వతి, శ్రావణి, రంగమ్మ, సాలమ్మ, నాగవల్లి, నీలమ్మ, సుజాత, వలి, భారతి, సైదమ్మ ప్రేమలత, అన్నపూర్ణ, సీత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



కోదాదరూరల్ : మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ఎం. ముత్యాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలోని సీఐటీయూ కార్యాలయం నుండి రంగా థియేటర్ వరకు ర్యాలీ నిర్వహించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు గీత, అన్నపూర్ణమ్మ, తిరుపతమ్మ, నాగమణి, పుష్ప, బుజ్జి, ఫాతిమా, పద్మ తదితరులు పాల్గొన్నారు.



దరఖాస్తు గడువు తేదీని పెంచాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణ పరిధిలోని వేణుగోపాల సీతారామచంద్రస్వామి గట్టు వద్ద 1000ఉన్న సింగిల్ బెడ్ రూమ్ ఇళ్ళ కోసం దరఖాస్తులు చేసుకునే గడువు తేదీన పది రోజులు పెంచాలని సామాజిక ఆర్టిఐ కార్యకర్త ఎస్.కె మన్సూర్ అలీ మంగళవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ సిహెచ్ ప్రియాంకకు వినతిపత్రం అందజేశారు.నెల 30వ తేదీన దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తహసీల్దార్ తెలిపినప్పటికీ ఆ తదుపరి ఒకటి రెండు రోజులు ప్రభుత్వ సెలవు దినాలు కావడం ఈనెల 4న చివరి తేదీ అనడం వల్ల పేదలు అయోమయానికి గురవుతున్నారన్నారు.పట్టణంలో సుమారు 4000 వేలకు పైగా పేదలు ఉన్నారని, గడువు తేదీ తక్కువగా ఇవ్వడం వల్ల వీరికి దరఖాస్తు చేసుకునే అవకాశం లేకుండా పోతుందన్నారు. ఉన్నతాధికారులు విషయం గమనించి తహసీల్దార్ కార్యాలయంలో ప్రత్యేక ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసి దరఖాస్తు స్వీకరించాలన్నారు.రాజకీయాలకతీతంగా అర్హులైన వారికి ఇళ్లను పంపిణీ చేయాలన్నారు.

విదేశీ ఉద్యోగాలకు జాబ్‌మేళా

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

కెనడా, జపాన్, ఆస్ట్రేలియా దేశాలలో ఉద్యోగం చేసేందుకు అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి సామ మాధవరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెని లిమిటెండ్(టామ్‌కాయ్) ఆధ్వర్యంలో జాబ్ మేళా కార్యక్రమం చేపడుతున్నామని, ఈ జాబ్‌మేళాతో అర్హత కలిగిన అభ్యర్థులు విదేశాల్లో ఉద్యోగాలు పొందవచ్చని తెలిపారు. 1 బీఎస్సీ నర్సింగ్ (వయస్సు 20 నుండి 35 సంవత్సరాలు మధ్య), డిప్లొమా కోర్సులైన వెల్డర్, మెకానికల్, ఫ్లేయర్, ఫ్యాబికేటర్, ఎలక్ట్రికల్ అండ్ ఇన్స్ట్రుమెంటేషన్,(వయస్సు 25 నుండి 40 సంవత్సరాల మధ్య) , బీఈ, బిటెక్ సంబంధించి సీనియర్ ఇన్‌స్ట్రక్టర్, స్కెఫోలింగ్, స్ట్రక్చరల్, హెచ్‌వీఏసి డిజైన్ అండ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్(వయస్సు 48 సంవత్సరాల లోపు), ఐటీఐ పిట్టర్ విభాగంలో అసిస్టెంట్ మిషన్ ఆపరేటర్ (వయస్సు 30 సంవత్సరాల లోపు) పోస్టులు ఉన్నాయన్నారు.అర్హత కలిగిన అభ్యర్థులు ఈ నెల 6న జిల్లా కలెక్టరేట్‌లోని ఉపాధికల్పనా కార్యాలయంలో నిర్వహించే జాబ్‌మేళాకు సంబంధిత ధృవపత్రాలతో హాజరుకావాలని పేర్కొన్నారు.

ఓటరుజాబితాలో ఓటును పరిశీలించుకోవాలి

నవతెలంగాణ-చివ్వెంల

మండలంలోని ప్రతిఓటరు ఓటరు జాబితాలో తమ పేరు ఉందో ..లేదో పరిశీలించుకోవాలని తహసీల్దార్ రంగారావు అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఓటర్లకు అవగాహనా సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రామారావు, సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్ కరుణాకర్ రెడ్డి, సుమిత, నరేష్, కార్యాలయం సిబ్బంది, ఓటర్లు పాల్గొన్నారు.



ఆశాలకు నెలకు రూ.18 వేలివ్వాలి

నవతెలంగాణ-చిలుకూరు

ఆశావర్కర్లకు నెలకు రూ.18 వేలివ్వాలని కోదాడ మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి అన్నారు.మంగళవారం మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఆశావర్కర్ల నిరవధిక సమ్మెను ఉద్దేశించి మాట్లాడారు.వారి పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలు ఇవ్వాలి ని కోరారు.ఈ కార్యక్రమంలో ఆశావర్కర్లు సుశీల, లింగమ్మ, నాగమణి, లక్ష్మీ, తిరుపతమ్మ,సుభద్ర, సుహాసిని,సునీత, తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల: ఆశాలకు ఫిక్స్ వేతనాలు అమలు చేయాలని రైతుసంఘం రాష్ట్ర నాయకులు పారేపల్లి శేఖర్‌రావు డిమాండ్ చేశారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నేరేడుచర్లలో ఆశాల సమ్మెను ఉద్దేశించి మాట్లాడారు. అంతకుముందు నేరేడుచర్ల, పెంచికల్‌దిన్న, చిల్లపల్లి, పాలకవీడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆశావర్కర్లు తమ న్యాయపరమైన కోర్కెలను నెరవేర్చాలని సమ్మెబాట పట్టారు. సమ్మె నోటీసును జిల్లా మలేరియా అధికారి డాక్టర్ సాహితీ స్థానిక డాక్టర్ నాగినిలకు అందజేశారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ నీలా రామ్మూర్తి, ఆశాలు తులసి, మంజుల, స్వప్న, వై.మంజుల, రజిత,జ్యోతి, పి.లక్ష్మీ, స్వాతి, తదితరులు పాల్గొన్నారు.



రేపు చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయండి

నవతెలంగాణ-సూర్యాపేట

గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఈనెల 5 వ తేదీన హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద జరిగే మహా ధర్నాను జయప్రదం చేయాలని గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధానకార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో ధనియాకుల శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.34 రోజులపాటు జేఏసీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేసిన సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సమ్మె విరమింపజేయాలని, వారం రోజుల్లో సమస్యలు పరిష్కరింపజేస్తానని హామీ ఇచ్చి నెలలు దాటుతున్నా పట్టించుకోక పోవడం అన్యాయమన్నారు.కనీసం ప్రభుత్వ డిమాండ్లను పరిష్కరిస్తానని జేఏసీ నాయకులను పిలవకపోవడం దారుణమన్నారు.17 డిమాండ్లతో కొనసాగిన సమ్మెలో ఏ ఒక్క డిమాండ్ కూడా నెరవేర్చకపోవడం అన్యాయమన్నారు.రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల సందర్భంగా 21 మంది ఎమ్మెల్యేలు సమ్మె కు పరిష్కారం చేసి విరమింపజేయాలని సూచించిన గాని నిండు సభలో ముఖ్యమంత్రి కనీసం హామీ ఇవ్వకపోవడం శోచనీయమన్నారు.జిల్లా నుంచి గ్రామపంచా యతీ కార్మికులందరూ ఐక్యంగా ఇందిరాపార్క్ ధర్నాకు తరలిరావాలని కోరారు.ఈ సమావేశంలో చిట్యాల రవిచంద్ర, మామిడి వెంకన్న రణపంగి వెంకన్న, నగేష్, రాములు, తదితరులు పాల్గొన్నారు.



యూఎస్పీసీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల నిరసన

తిరుమలగిరి: తిరుమలగిరి మండలం జడ్.పి.హెచ్.ఎస్ వెలిశాల కాంప్లెక్స్ పరిధిలో మంగళవారం యు ఎస్ పి సి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా యుఎస్పిసి నాయకులు చల్లగుండ్ల సోమయ్య మాట్లాడుతూ అసంబంధంగా ఉన్న ఐ ఆర్ ను సరి చేయాలన్నారు. ఉపాధ్యాయ బదిలీలలో కోర్టులో ఉన్న కేసులను వేకెట్ చేయించి ప్రమోషన్లతో కూడిన బదిలీలను చేపట్టాలన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాలతో చర్చించకుండా ఏకపక్షంగా కేవలం 5% మధ్యంతర భృతి పరకటించడాన్ని యుఎస్పిసి తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అతి తక్కువ ఐ ఆర్ ప్రకటనను నిరసిస్తూ పెండింగ్ డిఏలు పెండింగ్ బిల్లులు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ. ఉపాధ్యాయులందరూ స్పాంటేనియస్ గా నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో యూఎస్పిసి నాయకులు జి మల్లయ్య, వి ఎల్ ఎన్ చార్యులు, శ్రావణ్ కుమార్, నగేష్, ఉపేందర్, సంతోష్, రామాంజనేయులు, ఎస్.కె దస్తగిరి, సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలతో చర్చించకుండా ఏక పక్షంగా కేవలం 5శాతం మధ్యంతర భృతి ప్రకటించటాన్ని యూఎస్పీసీ తీవ్రంగా ఖండించింది.ఉన్నత పాఠశాల నేరేడుచర్ల నందు నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు.



గౌడ ఆత్మీయసమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

నూతనకల్ : నేడు జిల్లా కేంద్రంలోని పబ్లిక్‌క్లబ్‌లో జరిగే గౌడ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు చిత్తలూరి నారాయణగౌడ్ పిలుపునిచ్చారు.మంగళవారం మండల పరిధిలోని తాళ్ల సింగారంలో మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన గౌడుల ఆర్థిక రాజకీయ సమగ్ర అభివృద్ధి కోసం ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని వారన్నారు ఈ కార్యక్రమంలో, గ్రామ పెద్ద గౌడ్ తండు సత్యనారాయణగౌడ్, సొసైటీ అధ్యక్షులు తాడూరి సైదులుగౌడ్, చౌగాని వెంకటేశ్వర్లుగౌడ్,మడ్డి వెంకటనారాయణగౌడ్, పొడిశెట్టి నాగరాజు గౌడ్,గిలకత్తుల పెద్దపరమేష్‌గౌడ్, ముత్యం సైదులుగౌడ్, పొడిశెట్టి శ్రీరాములుగౌడ్, గిలకత్తుల సంజయ్‌గౌడ్, తండు లోకేష్‌గౌడ్ పాల్గొన్నారు.

యాదాద్రి భువనగిరి కబడ్డీ అసోసియేషన్ ఏకగ్రీవ ఎన్నిక

నవతెలంగాణ -భువనగిరి



యాదాద్రి భువనగిరి జిల్లా 2023 నుండి 2024 వరకు నూతన కబడి అసోసియేషన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షునిగా గొంగిడి మహేందర్‌రెడ్డిని, చైర్మెన్‌గా పైళ్ల శేఖర్‌రెడ్డిని, ఉపాధ్యక్షుడిగా బుర్ర మహేందర్ ఎన్నికయ్యారు.వలిగొండ మండలం తుర్కపల్లి గ్రామానికి చెందిన బుర్ర మహేందర్ యాదవ్ గత 20 సంవత్సరాలుగా కబడ్డీ క్రీడాకారుడిగా గ్రామీణ స్థాయి నుండి మండల స్థాయి జిల్లా స్థాయి రాష్ట్రస్థాయి ప్రో కబడ్డీ ప్రీమియర్ లీగ్ తనదైన శైలిలో తన క్రీడను పెంపొందించుకుంటూ రాష్ట్ర స్థాయి వరకు ఎదిగారు.అదే క్రీడాకారుడు యాదాద్రి జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం తన క్రీడకు గుర్తింపు దక్కిందని సంతోషం వ్యక్తం చేశారు.

జిల్లాస్థాయి టైక్వాండో పోటీలలో జీనియస్ విద్యార్థులు

నవతెలంగాణ-భువనగిరి

స్థానిక ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన యాదాద్రి భువనగిరి డిస్టిక్ టైక్వాండో పోటీలలో జీనియస్ హైస్కూల్ విద్యార్థులు పాల్గొని ఐదు గోల్డ్ మెడల్స్, ఐదు సిల్వర్ మెడల్స్, ఒక కాంస్య పతకం సాధించారు.ఈ విద్యార్థులను మంగళవారం పాఠశాల ప్రిన్సిపాల్ పి. సుధాకర్, ఏవో గోపగాని రవి, ,వైస్ ప్రిన్సిపాల్ థామస్, చాకో అకాడమిక్ కోఆర్డినేటర్ జేయషే పటేల్ అభినందించారు.ఈ కార్యక్రమంలో టైక్వాండో మాస్టర్ కొండ్రెడ్డి శ్రీకాంత్,పీఈటీ చంద్రం, లావణ్య పాల్గొన్నారు.

ఎన్నికల హామీలపై బీజేపీ, బీఆర్‌ఎస్‌లను నిలదీయండి

- సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్‌ఎస్ ప్రభుత్వం, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఇచ్చిన హామీలను మర్చిపోయి ఇష్టానుసారంగా పరిపాలన కొనసాగిస్తున్నాయి.ప్రభుత్వ పథకాలను సక్రమంగా అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నాయని,ఆయా పార్టీలను ప్రజలు నిలదీయాలని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు,మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు పిలుపునిచ్చారు.ఆ పార్టీ చౌటుప్పల్ మండల కమిటీ రెండో రోజు రాజకీయ శిక్షణా తరగతుల ముగింపునుద్దేశించి ఆయన ప్రసంగించారు.కేంద్రంలోని బీజేపీ తెలంగాణ విభజన చట్టంలో ఇచ్చిన హామీలను తూచతప్పకుండా అమలు చేస్తామని చెప్పి,మేకిన్ ఇండియా,మేడిన్ ఇండియా, ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పి గెలిచిన తర్వాత ప్రజలను మోసం చేసిందని విమర్శించారు.కులం, మతం పేరుతో ప్రజల మధ్య ఐక్యతను దెబ్బతీసే విధంగా ప్రజల జీవితాలతో చెలగాటమాడుతుందన్నారు.జనగణన చేపట్టకుండా మహిళ రిజర్వేషన్ బిల్లును ఎలా అమలు పరుస్తారని ప్రశ్నించారు.తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రాష్ట్రాల హక్కులను కాలరాయాలని చూస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.తెలంగాణలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రభుత్వ పథకాలను బీఆర్‌ఎస్ పథకాలుగా మార్చేసి బీఆర్‌ఎస్ నాయకులు,కార్యకర్తలకే ఆయా పథకాలు అందేలా చూస్తున్నారన్నారు.రాష్ట్రంలో దారిద్ర్యరేఖకు దిగువన 70 శాతం మధ్యతరగతి ప్రజలు సంక్షేమ పథకాలకు ఆమడదూరంలో ఉన్నారన్నారు.యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల అమలు విషయంలో గ్రామ గ్రామాన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ఎర్రజెండా ప్రజల మధ్య ఉండి నిరసనల ద్వారా తెలపాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి గంగాదేవి సైదులు,జిల్లా కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి,గడ్డం వెంకటేష్,ఎండి పాషా,మండల కార్యదర్శివర్గ సభ్యులు తడక మోహన్,చీరిక సంజీవరెడ్డి,రాగిరు కిష్టయ్య,బొజ్జ బాలయ్య సీనియర్ నాయకులు చిట్యాల బుచ్చిరెడ్డి,జక్కిడి రాంరెడ్డి, కందాల రవీందర్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి,పొట్ట శ్రీను,పల్లె మధు కృష్ణ,ఆదిమూలం నందీశ్వర్,చింతల సుదర్శన్,కొండే శ్రీశైలం, చెన్నబోయిన వెంకటేశం,శివ,శ్రీను,అశోక్,యాదయ్య,శ్రీకాంత్ అలివేలు,వసంత,పద్మ తదితరులు పాల్గొన్నారు.

చిన్నకొండూరు రోడ్డు విస్తరణ చేపట్టాలని పాలకవర్గ తీర్మానం

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని చిన్నకొండూరు రోడ్డు వెడల్పు చేపట్టాలని మున్సిపల్ పాలకవర్గ సమావేశం తీర్మానించింది. మంగళవారం చౌటుప్పల్ మున్సిపల్ పాలకవర్గ సమావేశం మున్సిపల్ కార్యాలయంలో చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో చిన్నకొండూరు రోడ్డులో విస్తరణ చేపట్టి ప్రజల అసౌకర్యాలు తొలగించాలని నిర్ణయించినట్టు తెలిపారు. ఇటీవల చిన్నకొండూరు రోడ్డులో వేసిన రోడ్లు అసౌకర్యంగా ఉండడం వల్ల ప్రజలు, వాహనదారులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, పూర్తిస్థాయిలో విస్తరించి రోడ్డు వెడల్పు చేసే నిర్మాణం చేపట్టాలని సమావేశంలో నిర్ణయించినట్టు తెలిపారు. గాంధీపార్కులో మహాత్మగాంధీ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటుచేయాలని, పార్కును అభివృద్ధి చేయాలని సమావేశంలో తీర్మానించారు. చౌటుప్పల్‌లోని జాతీయ రహదారికిరువైపులా ఉన్న సర్వీసు రోడ్లపై ప్రజలు ఎదుర్కొంటున్న అసౌకర్యాలను తొలగించాలని సమావేశంలో తీర్మానించారు. 20వ వార్డులోని నాగులకుంటను ఆధునీకరించాలని, చుట్టూ ఉన్న అక్రమ నిర్మాణాలు తొలగించాలని సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు. మున్సిపల్ వ్యాప్తంగా ఉన్న 20 వార్డుల్లో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రయినేజీ నిర్మాణాలకు నిధులు కేటాయిస్తూ సమావేశంలో నిర్ణయించినట్టు తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఎస్.భాస్కర్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్లు దండ హిమబిందుఅరుణ్‌కుమార్, కొయ్యడ సైదులుగౌడ్, కోరగోని లింగస్వామి, బత్తుల రాజ్యలక్ష్మీ, బండమీది మల్లేష్, అంతటి విజయలక్ష్మీ, పోలోజు వనజ, ఆలె నాగరాజు, కాసర్ల మంజుల, బొడిగె అరుణ, పోలోజు శ్రీధర్‌బాబు, సందగల్ల విజయ, సుల్తాన్ రాజు, ఉబ్బు వరమ్మ కామిశెట్టి శైలజ, ఎమ్‌డి.బాబాషరీఫ్, అధికారి వి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముట్టడి...పలువురు అరెస్టు



నవతెలంగాణ-భువనగిరిరూరల్

ఆశావర్కర్లు తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని వారం రోజులుగా సమ్మె నిర్వహిస్తున్నారు. సమ్మెలో భాగంగా మంగళవారం భువనగిరి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసును ముట్టడించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దాసరి పాండు మాట్లాడుతూ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు ఆశ వర్కర్స్ పట్ల నిరంకుశ వైఖరి అవలంబిస్తున్నాయని, ఏళ్ల తరబడిగా పట్టణాల్లో గ్రామాల్లో పేద, మధ్య తరగతి ప్రజలకు వైద్య అందుబాటులో ఉండి వైద్య సేవలు అందిస్తున్న ఆశా వర్కర్లకు కనీస వేతనం నిర్ణయం చేయకుండా, ఫిక్స్ వేతనం నిర్ణయం చేయకుండా పారితోషకంతో వెట్టిచాకి చేయించుకోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు కాంట్రాక్ట్ పేరుతో పనిచేస్తున్న ఉద్యోగ కార్మికులందర్నీ పర్మినెంట్ చేసి కార్మిక చట్టాల అమలు చేసి కనీస వేతనాలు చెల్లిస్తామని చెప్పిన హామీలు అమలు చేయలేదన్నారు.ఆశాలను అరెస్టు చేసి ఉద్యమాలను ఆపలేరని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆశావర్కర్ల యూనియన్ జిల్లా కార్యదర్శి కసగోని లలిత, మండల అధ్యక్షురాలు జ్యోతి,ఆశావర్కర్స్ పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధి ప్రతిఒక్కరి బాధ్యత

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



మున్సిపాలిటీ పరిధిలో గుండ్లపల్లి గ్రామాభివృద్ధి ప్రతి ఒక్కరి బాధ్యతగా ముందుకు కదలాలని మున్సిపల్ చైర్మెన్ ఎరుకల సుధా హేమేందర్‌గౌడ్ అన్నారు.మంగళవారం మున్సిపల్ పరిధిలోని గుండ్లపల్లి గ్రామంలో గ్రామ పెద్దలు అఖిలపక్ష నాయకులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో స్మశాన వాటిక నిర్మాణం చేసుకోవాల్సి ఉన్నందున ప్రస్తుతం ఉన్న సమాధులను తొలగించేందుకు సహకరించాలని కోరగా గ్రామస్తులు ఏకగ్రీవంగా ఆమోదించారు. దీంతోపాటు స్మశానంలో లైటింగ్ తో పాటు మరికొన్ని నిర్మాణాలు చేయవలసి ఉందని త్వరలోనే పూర్తి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ ముక్కెర్ల మల్లేష్ యాదవ్ ,కోఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్య ,గ్రామ పెద్దలు సూదగాని పెద్దరాజాలు ,ఆరే యాదగిరి ,కీసరి బాలరాజు గౌడ్ ,దికొండ జోగయ్య ,సుడుగు శ్రీనివాస్ రెడ్డి ,ఆలేటి యాదగిరి ,పేరబోయిన బంగారు పేరబోయిన మహేందర్,వెలిశాల కిష్టయ్య ,వెంకటేష్ ,బండి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

గోలిగూడెంను గ్రామపంచాయతీగా ప్రకటించాలని వినతి

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండలంలోని పులిగిల్ల గ్రామం ఆవాస గ్రామమైన గోలీగూడెం గ్రామాన్ని ప్రత్యేక గ్రామ పంచాయతీగా ప్రకటించాలని మంగళవారం ఆ గ్రామ ప్రజలు , అఖిలపక్షం నాయకులు పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని సుమారుగా ఉన్న 100 కుటుంబాల ప్రజలు తమ అవసరాలకోసం పులిగిళ్ళకు సుమారుగా 3 కిలోమీటర్ల దూరం వెళ్లాలన్నారు.ప్రజల అవసరాల దృష్ట్యా వెంటనే గోలీగూడెంను ప్రత్యేక గ్రామ పంచాయతీగా ప్రకటించాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో కొంతం తిరుమల్‌రెడ్డి,కొలనువెంకటరెడ్డి, కొంతం ప్రభాకర్‌రెడ్డి, కందాడి అనంతరెడ్డి, కంచి యాదయ్య కంచిరాములు,శ్రీధర్, రాంరెడ్డి, వెంకట్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటికి వివరించాలి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

యాదగిరిగుట్ట పట్టణంలో బీఆర్‌ఎస్ పార్టీని బలోపేతం చేసే దిశగా ప్రతి కార్యకర్త, నాయకుడు కృషి చేయాలని.. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి గడపకు తిరిగి వివరించాలని ఆ పార్టీ పట్టణ అధ్యక్షులు పెలిమెలి శ్రీధర్, సెక్రెటరీ జనరల్ పాపట్ల నరహరి లు తెలిపారు.పట్టణంలో మయూరి హోటల్లో మంగళవారం పట్టణ ముఖ్య కార్యకర్తలు, బూత్, వార్డు అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, త్వరలోనే పట్టణంలోని 12వార్డులో వార్డుల సమావేశం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. వార్డులో ప్రభుత్వం నుంచి వచ్చిన పథకాలను వివరించడంతో పాటు, యాదగిరిగుట్ట పట్టణంలో జరిగిన అభివృద్ధిని వివరించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శిలు పేరబోయిన సత్యనారాయణ, గడ్డం చంద్రం, శిఖ శ్రీను, దేవపూజ అశోక్, బరిగే జానీ, ఆవుల సాయి, సుడుగు శ్రీనివాస్ రెడ్డి, అంకం నర్సింహ, కాంటేకార్ పవన్, అన్నందాసు సుజాత, కళ్లెం స్వాతి, ముక్కెర్ల అండాలు, బండ రామస్వామి, సుడుగు భాస్కర్ రెడ్డి, కొన్యాల నర్సింహరెడ్డి, గ్యాదపాక క్రాంతి, ముక్కెర్ల వీరేష్, వార్డు అధ్యక్షులు చిత్తర్ల బాలయ్య, ఆకుల బాల్ నర్సింహ, కరుణాకర్, శివరాత్రి నరేష్, బండి వాసు, ముక్కెర్ల శ్రీశైలం, మాటూరి వెంకటయ్య పాల్గొన్నారు.



నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా

నవతెలంగాణ-భువనగిరి రూరల్

భువనగిరి నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. మంగళవారం వీరవెల్లి గ్రామం కల్లుగీత కార్మిక సహకార సంఘం అధ్యక్షులు గడ్డమీది యాదగిరి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి మూడో సారి టికెట్ తెచ్చుకున్న సందర్భంగా ఆయన్ను కలిసి శాలువాతో సన్మానించారు.పూలబొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా రైతుబంధు సమితి మండల కన్వీనర్ కంచిమల్లయ్య, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్ష్యులు రేపాక యాదగిరి,సొసైటీ ఉపాధ్యక్షుడు సర్వు ఇస్తారిలతో కలిసి గౌడ కులస్తులుఎదుర్కుంటున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.అసంపూర్తిగా ఉన్న కంఠమహేశ్వర గుడి నిర్మాణం పూర్తి చేయాలని,అదేవిధంగా వీరవెల్లిచెర్వును మినీ ట్యాంక్‌బండ్‌గా తీర్చిదిద్ది అక్కడ 'నీరాహబ్'ను ఏర్పాటు చేసి సహకరించాలని కోరారు.సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటీవల రూ.3లక్షల గుడి నిర్మాణ పనులు చేయడం జరిగిందని తెలిపారు.మరో రూ.లక్ష అదనంగా ఇస్తానని హామీ ఇచ్చారు.నీరాహబ్, మినీట్యాంక్‌బండ్ నిర్మాణంపై సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు.ఈ కార్యక్రమంలో గౌడసంఘం పెద్దలు తీగల స్వామి, జగదీశ్వర్, భిక్షపతి, మల్లేశంకర్, నల్లమాస మల్లయ్య తీగల నరేందర్, పల్లె మల్లేష్, రత్నాకర్ లు పాల్గొన్నారు.

ప్రజలు కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారు

నవతెలంగాణ-బొమ్మలరామారం

ప్రజలు ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మన్నె శ్రీధర్ అన్నారు.మంగళవారం నవ తెలంగాణతో మాట్లాడుతూ.. ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డికి ఆలేరు ఎమ్మెల్యేగా మూడోసారి అవకాశం కల్పించి టికెట్ కేటాయించిన సీఎం కెసిఆర్ కి ఆలేర్ నియోజకవర్గ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు.గొంగిడి సునీత మహేందర్ రెడ్డి.భారీ మెజారిటీతో గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు.రాష్ట్రంలో సీఎం కేసీఆర్ రైతాంగానికి పెద్దపీట వేసి, ఎన్నో అద్భుతమైన పథకాలు ప్రవేశపెట్టారన్నారు. రాష్ట్రంలో రైతులకు సాగునీటి సమస్య లేకుండా ప్రాజెక్టులను నిర్మించి కెసిఆర్ ఎంతో మేలు చేశారని. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు రోడ్డు సమస్యలు తీర్చాలని, ధాన్యం కేంద్రాలను అన్ని మండలాలలో ఏర్పాటుచేసి, రైతు ధాన్యాన్ని కొనుగోలు చేసిన తర్వాత డబ్బులు ఇప్పించడంతో కెసిఆర్ ఎంతో చొరవ చూపారని సంతోషం వ్యక్తం చేశారు. దేశంలో పరిస్థితి చక్కదిద్దేందుకు బీఆర్ఎస్‌గా మారిందన్నారు.రైతును రాజు చేయడంలో బీఆర్ఎస్ ముందుంటుందన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ నవీన్‌గౌడ్,రమేష్‌గౌడ్, సుదర్శన్, కృష్ణ, పాండు, అనిల్,నాయకుడు పాల్గొన్నారు.

రఘునాథపురంను నూతన మండలంగా ఏర్పాటు చేయాలని వినతి

నవతెలంగాణ-భువనగిరి రూరల్

యాదాద్రి భువనగిరి జిల్లాలోని రఘునాథపురం గ్రామాన్ని నూతన మండలంగా ఏర్పాటు చేయాలని అఖిలపక్షాల నాయకులు మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రఘునాథపురం గ్రామానికి పరిసరప్రాంతల్లోని గ్రామాల ప్రజలకు పరిపాలన సౌలభ్యం కొరకు ప్రభుత్వం వెంటనే రఘునాథపురంను నూతన మండలంగా ఏర్పాటు చేసి, ప్రభుత్వ గెజిట్ ను విడుదలచేయాలని వారు కలెక్టర్ ను కోరారు. ప్రజల సౌకర్యార్థం రఘునాథపురం గ్రామంను మండలంగా ఏర్పాటు చేయాలని గత 420 రోజులుగా రఘునాథపురం గ్రామం తో పాటు పరిసరాల్లోని చల్లూరు ,కాల్వపల్లి, బసంతాపురం, దూది వెంకటాపురం,గౌరాయపల్లి, సాదువెల్లి, తదితర గ్రామాల ప్రజలు "జాయింట్ యాక్షన్ కమిటీ" గా ఏర్పడి శాంతియుతంగా రిలే నిరాహారదీక్షలు చేశారని వివరించారు. యాదాద్రి ఈ కార్యక్రమంలో ఆలేరు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కుడుదుల నగేష్ , సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, రఘునాథపురం ఎం పి టి సి బుడిగె రేణుకా పెంటయ్య గౌడ్, మాజీ సర్పంచ్ గుర్రం సిద్ధిరాములు, పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కట్కం వెంకటేష్, నాయకులు బందెల యాదగిరి, కలకుంట్ల కొమురయ్య, చల్లూరు చిన్న పోచయ్య, గుర్రం సిద్ధిరాములు, రచ్చనర్సింహులు, బింగి పాండు, పీర్లపల్లి స్వామి , మండలం లోని అన్ని గ్రామాల జేఏసీ నాయకులు, అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.

కబడ్డీ అసోసియేషన్ సభ్యులకు ఘనసన్మానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గంగుల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో , (కబడ్డీ సీనియర్ నేషనల్ ప్లేయర్) కి 75 క్రీడలకు ఒలంపిక్ అసోసియేషన్ సెక్రెటరీగా, కబడ్డీ ఫెడరేషన్,టెక్నికల్ మెంబర్ గా, తెలంగాణ అసోసియేషన్ కబడి సెక్రెటరీగా, గత 20 సంవత్సరాల నుండి వ్యవహరిస్తున్న, జగదీశ్వర్ యాదవ్, ఇతర సభ్యులకు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. తెలంగాణ ఒలంపిక్ ఈసీ మెంబర్, జాయింట్ సెక్రటరీ ఆఫ్ కబడి ,మహేందర్ రెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ,రంగారెడ్డి జిల్లా కబడి సెక్రటరీ ,రవికుమార్, తెలంగాణ కబడి టెక్నికల్ మెంబర్ నర్సింగ్ ,అనిల్ నర్సింగ్ జ్యోతిశ్వర్ రెడ్డి విమానం అందుకున్న వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ యువజన నాయకులు ప్రవీణ్ ,శంకర్ ,గణేష్ ,హరీష్ ,క్రాంతి, బాలయ్య , సోములు , సాయి ,తదితరులు పాల్గొన్నారు.

గృహలక్ష్మీ పథకంతో సొంతింటి కలనెరవేరుతుంది

- ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి

నవతెలంగాణ-ఆత్మకూర్‌ఎం

ఇండ్ల స్థలాలు ఉండి ఇండ్లు కట్టుకోలేని పేదప్రజలకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకొచ్చిన గృహలక్ష్మి పథకం ద్వారా ప్రజల సొంత ఇంటి కల నెరవేరుతుందనిప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యురాలుగొంగిడి సునీతమహేందర్రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పిఎస్ గార్డెన్ లో గృహలక్ష్మి పథకం లబ్ధిదారులకు గృహ మంజూరు ఉత్తర్వుల పత్రాలను పంపిణీ చేసే కార్యక్రమంలో ఆమె పాల్గొని లబ్ధిదారులకు మంజూరు ధ్రువపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దరఖాస్తు చేసుకొనేవారు ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని, పేర్లు రానివారు ఎవరు కూడా ఆందోళన చెందవద్దని, గృహలక్ష్మీపథకం నిరంతరంకొనసాగుతుందని, విడుదలవారీగా అర్హులైన పేదలందరికీ గృహలక్ష్మి పథకం అందుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్ జెడ్పిటిసి కె నరేందర్ గుప్తా ఎంపీడీవో యాదగిరి ఎం పి ఓ పద్మావతి సర్పంచులు ఎంపిటిసిలు యాస కవిత ఇంద్రారెడ్డి టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

దోబీఘాట్ నిర్మాణపనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణంలో నూతన దోబీఘాట్ పనులకు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి మంగళవారం శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, మున్సిపల్ చైర్మెన్ ఎనబోయిన ఆంజనేయులు, వైస్ చైర్మన్ చింతల కృష్ణయ్య, రైతు సమన్వయ సమితిమండల అధ్యక్షుడు కొలుపుల అమరేందర్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మెన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఏవీ.కిరణ్, ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్‌రెడ్డి,నీలం రమేశ్, 12వ వార్డు కౌన్సిలర్ ఊదరి లక్ష్మీ సతీష్‌యాదవ్, భువనగిరి రజక సంఘం అధ్యక్షులు కుంచం బాలు, రత్నపురం బలరాం, ఇట్టబోయిన గోపాల్, రత్నపురం పద్మ ఎట్టబోయిన పావని, పెంట నితీష్ పాల్గొన్నారు.

వికలాంగులకు పెన్షన్‌ను రూ.10వేలకు పెంచాలి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

వికలాంగుల పెన్షన్ 10 వేలకు పెంచాలని ఎన్‌పీఆర్‌డీ మహిళా జిల్లా కన్వీనర్ కొత్త లలిత కోరారు.అక్టోబర్ 9న ఛలో హైదరాబాద్ ఇంద్ర పార్క్ దగ్గర మహాధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ యాదగిరిగుట్ట పట్టణంలో కరపత్రం విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో. ఎన్‌పీఆర్డీ జిల్లా కమిటి సభ్యులు రంగా సంతోష్,శివరాత్రి సుగుణమ్మ,చుక్క చక్రపాణి,బూడిద రాజమ్మ,శివరాత్రి లింగమ్మ,బోరా భద్రారెడ్డి,పల్లపాటి చంద్రమ్మ,బుగ్గ భారతమ్మ,కోమటి యాదమ్మ,గంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ అసిస్టెంట్స్ బదిలీల కోసం దరఖాస్తు చేసుకోవాలి

- డీఈఓ నారాయణరెడ్డి

నవతెలంగాణ-భువనగిరి రూరల్

యాదాద్రి భువనగిరి జిల్లాలో పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్స్ (లోకల్ బాడీ) ఎస్‌టీసీ, తత్సమాన కేటగిరీల (ప్రభుత్వ, లోకల్ బాడీ) ఉపాధ్యాయులు బదిలీలు కోసం ఈ నెల 3,4వ తేదీలలో జీవిత భాగస్వామి స్పౌస్ పాయింట్స్ తొలగించుకొనుటకు, నమోదు చేసుకొనుటకు హెచ్ ఆర్ ఎం ఎస్ నందు డి ఎస్ సి ర్యాంకు నమోదు చేసుకొనుటకు దరఖాస్తు చేసుకోవాలని డీఈవో నారాయణరెడ్డి కోరారు.ఈనెల 4వ తేదీ తర్వాత దరఖాస్తులుస్వీకరించబడవన్నారు.5వ తేదీన బదిలీలకు సంబంధించి తుది సీనియార్టీ జాబితాలు వెబ్‌సైట్‌లో పొందుపర్చుతామన్నారు.ఈనెల 6, 7వ తేదీలలో ఉపాధ్యాయులకు వెబ్ ఆప్షన్ ఎంచుకొనుటకు, ఈనెల 8వ తేదీన ఆప్షన్స్ ఎడిట్ చేసుకొనుటకు అవకాశం కల్పించనున్నట్లు, వెబ్ ఆప్షన్స్ తర్వాత వివరాల సవరణకు అవకాశం ఉండదన్నారు.స్పౌజ్ కేటగిరీ కింద దరఖాస్తు చేసుకున్న ఉపాధ్యాయులు వారి భర్త భార్య పనిచేయుచున్న పాఠశాల వైపునకు ఉన్న ఖాళీలను ఎంపిక చేసుకోవాల్సి ఉందని, లేనియెడల వారి యొక్క బదిలీని రద్దు చేస్తూ, స్పౌజ్ పాయింట్స్ తొలగించి లెఫ్ట్ అవర్ ఖాళీల నందు పోస్టింగ్ ఇవ్వడం జరుగుతుందని, నిబంధనల మేరకు క్రమశిక్షణ చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.



రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని వినతి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డికి ఆలేర్ రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని కోరుతూ సభ్యులు వినతిపత్రం అందజేశారు.అంతకుముందు నిరసన తెలిపారు..కన్వీనర్ పసుపు నూరి. వీరేశం,సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్. జనార్దన్, సీపీఎం జిల్లా నాయకులు మోరిగాడి.చంద్రశేఖర్, సీపీఐ(ఎంఎల్) జిల్లా కార్యదర్శి కేమిడి. ఉప్పలయ్య సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క. వెంకటేష్, సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఇక్కిరి.సహదేవ్, మాట్లాడుతూ, ఆలేరు నియోజకవర్గానికి మంజూరైన వంద పడకల ఆస్పత్రిని ఇతర ప్రాంతాలకు తరలించడం ఆలేరు ప్రజలకు ద్రోహం చేయడం కాదా అని ప్రశ్నించారు.ఆలేరుకు రావలసిన మెడికల్ కాలేజీని కూడా ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో కాకుండా అన్ని ఇతర ప్రాంతాలకే తరలించడం అన్యాయమన్నారు.వినతిపత్రం అందజేసిన వారిలో ఆలేరు డివిజన్ సాధన పోరాట కమిటీ నాయకులు చిరబోయిన.రాజయ్య, ఎండి. సలీం, ఇక్కిరి .శ్రీనివాస్, కల్లెపు. అడవయ్య, ఇక్కిరి. సహదేవ్ సముద్రాల. సత్యం,పద్మ. సుదర్శన్, నమిలే. అంజిబాబు, వంగాల. నరసింహారెడ్డి, బొడ్డు.ఆంజనేయులు, బాంబే . రవి, కామిటికారి. అశోక్, బడుగు. జహంగీర్ ఉన్నారు.

కార్మికులకు విదేశీ ప్లేస్‌మెంట్‌కు సులభతరం

నవతెలంగాణ-భువనగిరి రూరల్

తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్‌కామ్), తెలంగాణ ప్రభుత్వంలోని కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగారాల శాఖ క్రింద ఒక రిజిస్టర్డ్ రిక్రూట్‌మెంట్ ఏజెన్సీ, తెలంగాణా నుండి అర్హత కలిగిన, నైపుణ్యం కలిగిన, సెమీస్కిల్డ్ కార్మికులకు విదేశీ ప్లేస్‌మెంట్‌ను సులభతరం చేయడానికి కృషి చేస్తున్నదని జిల్లా ఉపాధి కల్పన అధికారి సాహితి తెలిపారు. టామ్ కామ్ గల్ఫ్ దేశాలతో పాటు ఆస్ట్రేలియా, కెనడా, జర్మనీ, హంగేరి, జపాన్, పోలాండ్, రొమేనియా, ఇంగ్లాండ్ వంటి వివిధ దేశాలలో వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ సమోదిత ఏజెన్సీలతో భాగస్వామ్యాన్ని కుదుర్చుకుందని తెలిపారు. అభివృద్ధి చెందిన దేశాలలో నైపుణ్యం కలిగిన నర్సులు, కార్మికులకు అధిక డిమాండ్ ఉందని, ఈ ఉద్యోగాలు ఆకర్షణీయమైన జీతం ప్యాకేజీతో వస్తాయని, అభ్యర్థులకు రిక్రూట్‌మెంట్ ప్రక్రియను సురక్షితమైన, చట్టబద్ధమైన వలస మార్గాల ద్వారా సులభతరం చేయడంలో టామ్ కామ్ సహాయం చేస్తుందనారు. ఈ నేపథ్యంలో టామ్ కామ్, విదేశీ అవకాశాలపై అవగాహన కల్పించేందుకు యూఏఈ, ఆస్ట్రేలియా, మాల్టా, మారిషస్, జపాన్, జర్మనీలోని ఖాళీల కోసం అభ్యర్థులను ఎంపిక చేసేందుకు టామ్ కామ్ 6వ అక్టోబర్ 2023న ఆలేరు ప్రభుత్వాలు ఐటిఐ లో ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్‌ను నిర్వహిస్తోందని, ఆసక్తి, అర్హత గల అభ్యర్థులను అప్‌డేట్ చేసిన రెజ్యూమ్, సంబంధిత డాక్యుమెంట్‌లతో పాటు డ్రైవ్‌కు హాజరు కావాల్సిందిగా కోరారు. మరిన్ని వివరాల కోసం, దయచేసి ని సందర్శించండి లేదా టామ్ కామ్ 8247838789, 7893566493/9849639539 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

సెయింట్ జాన్స్ స్కూల్‌లో 8న బతుకమ్మ సంబురాల పోటీలు

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

పట్టణంలోని చైతన్యనగర్‌లో ఉన్న సెయింట్ జాన్స్ స్కూల్లో ఈనెల 8న బతుకమ్మ సంబరాల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ అలుగుబిల్లి శ్రీనివాస్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలు పాఠశాల ఆవరణలో జరుగుతాయని, విద్యార్థుల తల్లిదండ్రులు మాత్రమే పోటీలో పాల్గొనాలని కోరారు. మొదటి బహుమతి 2116, రెండవ బహుమతి 1116, మూడవ బహుమతి 516 అందించబడుతుందని తెలిపారు. బతుకమ్మలు ఇంటి వద్దనే పేర్చుకొని రావాలని కోరారు. మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఈ పోటీలు జరుగుతాయని విద్యార్థుల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మోడల్‌స్కూల్ హాస్టల్ కార్మికుల వేతనాలు చెల్లించాలి

నవతెలంగాణ-భువనగిరి రూరల్



మోడల్ స్కూల్ హాస్టల్‌లో పనిచేస్తున్న ఆల్ క్యాడర్స్ ఉద్యోగుల వేతనాలు వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం రోజున మోడల్ స్కూల్ హాస్టల్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ లో జిల్లా విద్యాశాఖ అధికారి కే నారాయణరెడ్డి, కలెక్టరేట్ ఏవో జగన్‌కు వేర్వేరుగా వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్‌బాబు, స్వప్న, మాధవి, భారతమ్మ, అండాలు, శ్యామ్ పాల్గొన్నారు.

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిని భర్తరఫ్ చేయాలి



నవతెలంగాణ-సూర్యాపేట

రైతాంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ లక్కింపురి కేరి నిరసన తెలియజేస్తున్న వారిపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి అజయ్ కుమార్ మిశ్రా కుమారుడు ఆశిష్ మిత్ర తన కాన్వాయ్ ద్వారా రైతాంగం పై ఉద్దేశపూర్వకంగా దాడి చేసి ఐదుగురి ప్రాణాలు పొట్టన పెట్టుకున్న ఆశిష్‌మిత్రను కఠినంగా శిక్షించి, ఈ ఘటనకు కారణమైన కేంద్ర సహాయ మంత్రిని భర్తరఫ్ చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం) జిల్లా కన్వీనర్లు మండారి డేవిడ్ కుమార్, దండా వెంకట్‌రెడ్డి, దొడ్డ వెంకటయ్య,మట్టిపల్లి సైదులు,బుద్ధ సత్యనారాయణ,పేర్ల నాగయ్య, చామకూరి నరసయ్య, బొడ్డు శంకర్,నల్లెడ మాధవరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక కొత్త బస్టాండ్ దగ్గర బ్లాక్ డే సందర్భంగా సంయుక్త కిసాన్ మోర్చా పిలుపులో భాగంగా రైతు,వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్రమోడీ ప్రభుత్వం తెచ్చిన రైతు, కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని లకింపూర్ కేరిలో శాంతియుతంగా రైతులు చేస్తున్న నిరసన కార్యక్రమం పై కేంద్రమంత్రి కుమారుడు ఆశిష్ మిశ్రా కాన్వాయ్ ని రైతులపైకి ఉద్దేశపూర్వకంగా దూసుకెళ్లి దాడి చేయడంతో నలుగురు రైతులు, ఒక జర్నలిస్టు అక్కడికక్కడే మరణించడంతో పాటు అనేక మందికి గాయాలయ్యాయన్నారు. దాడికి పాల్పడిన కేంద్ర మంత్రిని మంత్రి మండలి నుండి వెంటనే భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయడంతో మోడీ ప్రభుత్వం దిగివచ్చి రైతు వ్యతిరేక నల్ల చట్టాలను రద్దు చేస్తామని ప్రకటించి రాత పూర్వక హామీ ఇచ్చినప్పటికీ నేటికీ ఆ హామీలను అమలు కాలేదని విమర్శించారు. ఘటనకు పాల్పడిన మంత్రిని భర్తరఫ్ చేయకుండా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని తెలిపారు. రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను రైతాంగం,కార్మిక వర్గం పూర్తిగా వ్యతిరేకించాలని కోరారు. రైతులు పండించిన ధాన్యానికి కనీస మద్దతు ధర చట్టం చేయాలని లేని పక్షంలో దేశ వ్యాప్తంగా రైతులను, కార్మికులను ఏకం చేసి పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా నాయకులు ములకలపల్లి రాములు, మురగుండ్ల లక్ష్మయ్య, పోలే బోయినకిరణ్, కొలిశెట్టి యాదగిరిరావు, బూర వెంకటేశ్వర్లు, కారింగుల వెంకన్న, నిమ్మల ప్రభాకర్, కొప్పుల రజిత, శ్యామల అశోక్, పోరండ్ల దశరథ, వీరబోయిన రవి, కునుకుంట్ల సైదులు,గుండాల సందీప్, సయ్యద్, నారాయణ, వీరారెడ్డి,పులుసు సత్యం, నారబోయిన వెంకట్, దండా శ్రీనివాస్‌రెడ్డి, భారత్ తదితరులు పాల్గొన్నారు.



సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భువనగిరిలో బ్లాక్ డే

నవతెలంగాణ-భువనగిరి

లకింపూర్ కేరిలో రైతులు, విలేకరి మరణానికి కారణమైన కేంద్రహంశాఖ సహాయమంత్రి అజయ్ కుమార్ మిశ్రాను మంత్రి పదవి నుంచి తొలగించాలని సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం భువనగిరిలో బ్లాక్ డే నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లాకార్యదర్శి మాటూరి బాలరాజు గౌడ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొండ మడుగునర్సింహ,ఎస్‌కేఎం జిల్లా కన్వీనర్ కొల్లు రాజయ్య, సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మలశంమాట్లాడారు. లఖింపూర్‌కేరీలో రైతులు ,విలేకరి మరణానికి కారణమైన కేంద్రంహోంశాఖ సహాయమంత్రి అజయ్ కుమార్ మిశ్రాను పదవి నుంచి భర్తరఫ్ చేయాలన్నారు. రైతు ఉద్యమంలో రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన రాతపూర్వక హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. విద్యుత్ సవరణ చట్టాన్ని ఉప సంహరించుకోవాలని రైతులకు 50 శాతం పెట్టు బడి కలిపి కనీస మద్దతు ధరలు నిర్ణయించి పార్లమెంటు లో చట్టం చేయాలని, రైతు ఉద్యమంలో చనిపోయిన కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.రైతు సంఘంజిల్లా అధ్యక్షుడు మేక అశోక్‌రెడ్డి, సీఐటీయూ జిల్లాఅధ్యక్షులు దాసరి పాండు, రైతు సంఘంజిల్లాఉపాధ్యక్షులు మంగ నర్సింహులు,సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రైతు వ్యతిరేకులుగా పనిచేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను వచ్చే ఎన్నికల్లో ఓడించి బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి సహకార బ్యాంకు డైరెక్టర్ దయ్యాల నర్సింహ, వామపక్షాల నాయకులు నర్సయ్య, ఆనంద్, పుట్ట రమేశ్ చింతల మాల్లేశంఅంగన్వాడీ నాయకులులలిత, సింగిరెడ్డి భూపాల్‌రెడ్డి పాల్గొన్నారు.



అజయ్ మిశ్రాను మంత్రి పదవి నుండి భర్తరఫ్ చేయాలి

- రైతు సంఘం రాష్ట్ర నాయకుల డిమాండ్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ఉత్తర ప్రదేశ్ లోని లక్కీమ్ పూర్ కేరి లో రైతులు, విలేకరి మరణానికి కారణమైన కేంద్ర హెూం సహాయ మంత్రి అజయ్ మిశ్రా కుమారుని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని, కేంద్ర హెూం సహాయ మంత్రిని పదవి నుండి వెంటనే తొలగించాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉజ్జిని యాదగిరిరావు, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి, రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండ శ్రీశైలం, రైతు సంఘం జిల్లా కార్యదర్శి గురజ రామచంద్రం డిమాండ్ చేశారు. రైతుల మరణానికి కారణమైన ఆశీస్ మిస్రా కుమారుని వెంటనే శిక్షించాలని కోరుతూ ఆల్ ఇండియా రైతు సంఘాల, కిసాన్ మోర్చా సంయుక్త కమిటీల పిలుపుమేరకు మంగళవారం జిల్లా కేంద్రంలోని సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద రైతు సంఘం రాష్ట్ర నాయకుల ఆధ్వర్యంలో నిరసన తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రైతు కార్మిక సంఘం నాయకులు సయ్యద్ హాశం,ఎండి సలీమ్, కుంభం కృష్ణారెడ్డి, దండంపల్లి సత్తయ్య, మహిళా సంఘం నాయకురాలు తుమ్మల పద్మ, వృత్తి సంఘం నాయకులు గంజి మురళి, పుచ్చకాయల నర్సిరెడ్డి, నలపరాజు సైదులు, రాములు, వినోద్ రెడ్డి, సిపిఐ నాయకులు శ్రవణ్ కుమార్, పబ్బు వీరస్వామి, ఆంజనేయులు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై అవగాహన పెంచుకోవాలి

- కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి

నవతెలంగాణ-భువనగిరిరూరల్



మున్సిపల్ వార్డులలో అభివృద్ధి పనులపై పూర్తి అవగాహన పెంచుకోవాలని కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి మున్సిపల్ వార్డు ఆఫీసర్లకు సూచించారు.మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో మున్సిపల్ వార్డు ఆఫీసర్లకు మున్సిపల్ చట్టం, మున్సిపల్ అభివృద్ధి పనుల నిర్వహణపై ఒక్కరోజు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2019 తెలంగాణ పురపాలక చట్టంపై వార్డు ఆఫీసర్లు అవగాహన పెంచుకోవాలన్నారు.చట్టంలో పేర్కొన ప్రకారం ప్రతి ఒక్క మున్సిపల్ వార్డుకు ఒక వార్డు ఆఫీసరును నియమించామన్నారు. వార్డులలో ఏ సమస్య వచ్చినా మీరు బాధ్యతతో ప్రజాప్రతినిధులు, అధికారుల సహకార సమన్వయంతో పనులు నిర్వహించాలన్నారు.వార్డులలో అభివృద్ధి మీ బాధ్యత అన్నారు. ఫైనాన్స్ కమిషన్ నిధులు, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో మున్సిపల్ వార్డులలో కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, పారిశుద్య రంగంలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి ఇంటి నుండి 100 శాతం తడి,పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి డంపింగ్‌యార్డులకు తరలించే ఏర్పాట్లు చేయాలన్నారు. అన్ని ప్రభుత్వ ప్లేసులలో పారిశుద్య పనులు చేపట్టాలని, ప్రతి ఇంటికి నల్లా ఉండేలా చూడాలని, త్రాగునీటి సరఫరాపై ప్రత్యేకంగా పరిశీలించాలని, పైపులైన్ లీకేజీ సమస్యలను గుర్తించి. పునరుద్ధరించాలని, వాటర్ ట్యాంకులను బ్లీచింగ్ పౌడరుతో రెగ్యులర్ గా క్లోరినేషన్ చేయించాలని, క్షేత్రస్థాయిలో ప్రతి రోజూ పర్యవేక్షణ ఉండాలని అన్నారు. వార్డులలో హరితహారం కార్యక్రమంలో భాగంగా రోడ్లకిరువైపులా మొక్కలు నాటాలని, ప్రభుత్వ ఖాళీ స్థలాలలో బ్లాక్ ప్లాంటేషన్ చేపట్టాలని, ఖాళీ స్థలం చిన్నదైనా మొక్కలు నాటాలని, ప్రభుత్వ ఆఫీసు కార్యాలయాల చుట్టూ ప్లాంటేషన్ చేపట్టాలని, పట్టణ ప్రకృతి వనాల కోసం చిన్నదైనా సరే ఏర్పాటు చేయాలని, వాటరింగ్ ముఖ్యమని, మొక్కలు బతికేలా చూడాలని, 85 శాతం మొక్కల సంరక్షణ ముఖ్యమని మున్సిపల్ నర్సరీలు, ట్రీ పార్కులు, పట్టణ ప్రకృతి వనాల నిర్వహణ పనులను చేపట్టాలని, 10 శాతం గ్రీన్ బడ్జెట్ ను పూర్తిగా పచ్చదనం పెంపునకు వినియోగించాలని అన్నారు. వార్డులలో మురికి కాలువల పారిశుద్య పనులు పర్యవేక్షించాలని, అంటు వ్యాధులు ప్రబల కుండా చర్యలు తీసుకోవాలని, ఫాగింగ్ పనులు, దోమల నిర్మూలన, సింగిల్ యూజ్ పాస్టిక్ నిషేధం పనులను పర్యవేక్షించాలని, వార్డులలో ఆసరా పెన్షన్ దరఖాస్తులను పక్కాగా పరిశీలించాలని, సిసి రోడ్లు, డ్రైనేజీల పనులను పర్యవేక్షించాలని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారం పట్ల మీయొక్క పనితీరు మెరుగ్గా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి, జిల్లా అటవీ అధికారి పద్మజారాణి, భువనగిరి మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, యాదగిరిగుట్ట మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ, చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ భాస్కరరెడ్డి, ఆలేరు మున్సిపల్ కమిషనర్ చక్రపాణి,వార్డ్ ఆఫీసర్లకు మున్సిపల్ చట్టం, అభివృద్ధి కార్యక్రమాల అమలు పట్ల అవగాహన కల్పించారు.

మరొకసారి గెలిపించండి.. అభివృద్ధి చేసి చూపిస్తా

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



మరొకసారి గెలిపించండి.. మునుగోడు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. దండు మల్కాపురం గ్రామంలో మంగళవారం సీసీరోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను రూ.కోటి హెచ్‌ఎండిఏ నిధులతో ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. రూ. 15 లక్షల లతో గౌడసంఘ భవనానికి భూమి పూజ చేశారు.గ్రామంలో ఏడుగురికి రూ.2 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు.తూప్రాన్‌పేట గ్రామంలో నలుగురికి రూ.లక్ష సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేసి మాట్లాడారు.రానున్న కాలంలో సీఎం కేసీఆర్, మంత్రి జగదీశ్‌రెడ్డి సహకారంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.అనంతరం ధర్మోజిగూడెంలో పర్యటించి ప్రజలను పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు త్వరలో ఇక్కడ కూడా సీసీరోడ్లు,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులుచేపడ్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు గిర్కటి నిరంజన్‌గౌడ్,పీఏసీఎస్ అధ్యక్షులు చింతల దామోదర్‌రెడ్డి,సర్పంచులు ఎలువర్తి యాదగిరి, కళ్లెం శ్రీనివాసరెడ్డి,ఎంపీటీసీ చిట్టెంపల్లి శ్రీనివాసరావు, బీఆర్‌ఎస్ మండల ఉపాధ్యక్షులు బాలరాజు,మండల ప్రధాన కార్యదర్శి ఆల్మసిపేట కిష్టయ్య,ఉపసర్పంచ్ మల్కాజ్గిరి కృష్ణ,బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు మస్తాన్‌బాబు,దండు మల్కాపురం గౌడ సంఘం అధ్యక్షులు కలగోని శ్రీధర్‌గౌడ్,ప్రధాన కార్యదర్శి శివశంకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బీర్ల అయిలయ్యపై ఆరోపణలు అర్ధరహితం

నవతెలంగాణ-ఆలేరు టౌన్



నార్మల్,మదర్ డెయిరీ చైర్మెన్ లింగాల శ్రీకర్‌రెడ్డి, టీపీసీసీ, రాష్ట్ర కార్యదర్శి, బీర్ల అయిలయ్యపై ఆరోపణలు చేయడం అర్ధరహితమని తుర్కపల్లి మండలం వెలుగుపల్లి పాలసంఘంచైర్మెన్ గుడిపాటి మధుసూదన్‌రెడ్డి అన్నారు. ఆలేరు పట్టణంలో పాలశీతలీకరణ కేంద్రంలో మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.33 ఏండ్ల నుండి అయిలయ్య సైదాపురం పాలసంఘం సొసైటీ అధ్యక్షులుగా పనిచేస్తున్నారన్నారు. సమస్యల పరిష్కారం కోసం సర్వసభ్య సమావేశంలో ప్రస్తావించాడన్నారు. డెయిరీఅంశాలలో కలగజేసుకోలేదన్నారు.మదర్ డెయిరీలో బంధువులకు, సన్నిహితులకు ఎలాంటి ఉద్యోగాలు పెట్టించలేదన్నారు.నార్మల్‌లో డైరెక్టర్ కాదని, సంబంధం లేని ఆయిలయ్యపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు.పదేండ్లుగా నార్మల్ డైరెక్టర్‌గా పని చేసిన నీకు మదర్ డెయిరీని అప్పులు పాలు చేసిందేవరో తెలియదా అని ప్రశించారు.ఫీడ్ మిక్స్ ప్రారంభం చేయకుండా, ప్రైవేట్ వ్యక్తుల వద్ద కమీషన్ల కోసమే కొనుగోలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రైవేటు వ్యక్తుల వద్ద 50 వేల లీటర్ల పాలను ఎందుకు అమ్మకాలు నిర్వహిస్తున్నారన్నారు. దోస్కుంది ఎవరో..దాచుకుందెవరో తేల్చాలన్నారు.బహిరంగ చర్చకు సిద్ధం కావాలన్నారు.పాడి రేటు తగ్గిస్తే ఉద్యమం తప్పదని హెచ్చరించారు.ఈసమావేశంలో ఎంపీపీ గంధమల్ల అశోక్, శారాజుపేట పాల సొసైటీ సంఘం అధ్యక్షులు బత్తులనరేందర్‌రెడ్డి, తుర్కపల్లి మండలం ధర్మారం పాలసంఘం చైర్మెన్ దనావత్ కృష్ణ, గుండాల మండలం, రామారం పాలసంఘం చైర్మెన్ కొండల్‌రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఎజాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఏరియర్స్‌తో సహా చెల్లించే వరకు సమ్మె కొనసాగుతుంది



- యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోలే సత్యనారాయణ

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు ముఖ్యమంత్రి గౌరవ వేతనం పెంచుతున్నట్లు ప్రకటించిన నాటి నుండి ఏరియర్స్ తో సహా కలిపి వేతనాలు చెల్లించాలని, అన్ని వస్తువులు ప్రభుత్వమే సరఫరా చేసి కస్తూరిబా పాఠశాలలలో భోజనం వండి పెడుతున్న కార్మికులకు ఏవిధంగానైతే వేతనాలు ఇస్తున్నారో అదేవిధంగా మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు వేతనాలు ఇవ్వాలని యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోలే సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం ముందు నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకం కార్మికుల నిరవధిక సమ్మె మంగళవారానికి 6వ రోజుకు చేరుకున్నది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి అనురాధ, జిల్లా నాయకులు దొడ్డి ఆండాలు, దండ పుష్పలత, శిలుముల ఇంద్ర, బొజ్జ అలివేలు, ఏకుల మహేశ్వరి, పందుల ముత్తమ్మ, పోతేపాక లింగమ్మ, వంగూరి బేబమ్మ, సైదమ్మ, ఇతికాల అనిత, చెడుబుద్ధి రేణుక, పోలే నాగమ్మ, కాసర్ల మాణిక్య ముత్తమ్మ, కత్తుల రమణమ్మ, కాశమ్మ పాల్గొన్నారు.



ఓటరు జాబితాలో పేర్లను పరిశీలించుకోండి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

ఐడీఓసీలో ఏర్పాటు చేసిన చెక్ యువర్ ఓటు కేంద్రాన్ని మంగళవారం కలెక్టర్ ఎస్.వెంకట్రావు పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఓటును ఓటర్ జాబితాలో పరిశీలించుకోవాలని, జిల్లాలోని అన్ని తహసీల్దార్ కార్యాలయాలు, ఆర్డీవో కార్యాలయాలు, కలెక్టరేట్లలో లిచెక్ యువర్ ఓటుకేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు.ఈకేంద్రాల్లో తమ ఓటును చెక్ చేసుకోవాలని, లేనిపక్షంలో సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ వెంకటేశ్వర్లు, ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ మాధవరెడ్డి,కలెక్టరేట్ ఏవో సుదర్శన్‌రెడ్డి, ఎన్నికల సిబ్బంది వేణు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

దేవస్థానం కమిటీ చైర్మెన్‌కు సన్మానం

హుజూర్‌నగర్: పట్టణంలోని పార్వతి భీమలింగేశ్వర స్వామి దేవస్థానం నూతన పాలకవర్గం చైర్మెన్‌గా ఎంపికైన బెల్లంకొండ అమర్ గౌడ్,ధర్మకర్త శీలం సైదులు ఫోచెర్ల ముత్యాలమ్మ కమిటీ మంగళవారం సన్మానించింది. ఈ సందర్భంగా బెల్లంకొండ అమర్‌గౌడ్ మాట్లాడుతూ దేవాలయం అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ముత్యాలమ్మ కమిటీ సభ్యులు కంచర్ల అరవింద్‌రెడ్డి, తండుప్రసాద్,రామిశెట్టి రాము, దొడ్డ నర్సింహారావు, పస్నూశ్రీనివాసరెడ్డి, పొనుగుపాటిఅశోక్, తండు ఉపేందర్, పేరం నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలలో యాదాద్రి జిల్లాకు జాతీయస్థాయిలో గుర్తింపు తీసుకురావాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్



వివిధ రకాల క్రీడలలో యాదాద్రి జిల్లాకు జాతీయస్థాయిలో గుర్తింపు తీసుకురావాలని, అందుకు అనుగుణంగా వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులను తయారు చేయాలని జిల్లా క్రీడల అధికారి కే .ధనుంజయ అన్నారు. ఫ్రెండ్స్ క్లబ్ వద్ద జిల్లా కబడ్డీ అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయులు, ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షులు పూలనాగయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రస్థాయి వరకు ప్రతి ఒక్కరిని కబడ్డీ క్రీడాకారులను తయారు చేసి, జాతీయస్థాయిలో గుర్తింపు తేవాలని కోరారు.పూల. నాగయ్యను శాలువాతో సన్మానించారు.అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. చీఫ్ ఎలక్షన్ అబ్జర్వర్,బొమ్మెళ్ళ. మల్లేష్, రాష్ట్రస్థాయి కబడ్డీ అసోసియేషన్ పర్యవేక్షకులు బి.అనిల్‌కుమార్, యాదాద్రి భువనగిరి జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ సభ్యులు ,న్యాతి. కృష్ణమూర్తి, వ్యాయామ ఉపాధ్యాయులు, గడసంతల. మధుసూదన్, ఫ్రెండ్స్ క్లబ్ సభ్యులు చింతకింది. కృష్ణ, పోతుగంటి. సంపత్ కుమార్‌గౌడ్, నూతన కమిటీ జిల్లా అధ్యక్షులు గొంగిడి .మహేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పూల .నాగయ్య, ఉపాధ్యక్షులు డి. రాములు, నాగేశ్వర్, కోశాధికారి గంధమల్ల. కుమార్, జాయింట్ సెక్రెటరీ బొమ్మల్ల. మల్లేష్, పూలచంద్ర కుమార్, ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ కే రాము, వై సందీప్ ఆర్గనైజింగ్ సెక్రెటరీగా రామ్, కొండల్‌ను ఎన్నుకున్నారు.



పెండింగ్ స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని రాస్తారోకో

రామన్నపేట: విద్యార్థులకు బకాయిపడి ఉన్న రూ.6 వేల కోట్ల స్కాలర్‌షిప్‌లు,ఫీజురీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్‌యాదవ్, బీఎస్పీ మండల అధ్యక్షులు మేడి సంతోష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.స్థానిక సుభాష్‌సెంటర్‌లో మంగళవారం ఆయా సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న విద్యార్థుల స్కాలర్షిప్, ఫీజ్ 6వేలకోట్లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో ఓడిస్తామని హెచ్చరించారు. రామన్నపేట మండలంలో ఎస్ సి, ఎస్ టి, బి సి సంక్షేమ హాస్టల్ ఏర్పాటు చేయాలని, కాలేజీ టైంకు అనుగుణంగా బస్సులు నడపాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్ ఫీజులు ఇవ్వకుండా విద్యకు దూరం చేస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ మండల్ మహిళా అధ్యక్షురాలు కక్కిరేణి శిరీష, నాయకులు గట్టు రమేష్, బందెల అనిత, మేడి నరేష్, మాదం లింగస్వామి, కర్రే మహేష్, నరసింహ యాదవ్, భాస్కర్, రమాదేవి, ఉదయ్ శ్రీ, కృష్ణవేణి, ప్రత్యూష, వంశీ, మనిత, తదితరులు పాల్గొన్నారు.

పేదింటి కల గృహలక్ష్మీ

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

పేదింటి కల నెరవేరించేందుకే రాష్ట్ర ప్రభుత్వం రెండు పడకల గది ఇల్లు గృహలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టిందని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు మంగళవారం నార్కట్ పల్లి పట్టణంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ గార్డెన్స్ నందు మండలంలోని గృహలక్ష్మి లబ్ధిదారులకు మంజూరు ఉత్తర్వులు పంపిణీ, తెలంగాణ క్రీడా



ప్రాంగణంలకు స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ , బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ను . జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) హేమంత్ పాటిల్ , జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ పిడి కాలిందిని తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రేగట్టే మల్లికార్జున్ రెడ్డి , ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్ రెడ్డి , ఎంపీడీవో యాదగిరి గౌడ్, తాసిల్దార్ పద్మ సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

తిరుమలగిరి నుండి హైదరాబాద్‌కు సూపర్ లగ్జరీ బస్సు ప్రారంభం

నవతెలంగాణ-తిరుమలగిరి

తొర్రూర్ డిపో వారు తొర్రూర్ నుండి తిరుమలగిరి పాత గ్రామం నుంచి దేవరుప్పుల, నెల్లుట్ల ఎక్స్‌రోడ్, బైపాస్ ద్వారా ఉప్పల్ ఎక్స్‌రోడ్ వరకు సూపర్ లగ్జరీ బస్సును మంగళవారం డిపో మేనేజర్ కె.ప్రమీల ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టీఐ రజితారెడ్డి, ఏడీసీలు ఆర్ఎస్‌కుమార్, జె.యాదగిరి, ఎస్. శ్రీనివాస్, చల్ల యాకుబ్‌రెడ్డి, అనంతుల శ్రీనివాస్‌గౌడ్. పాల్గొన్నారు.



కూలిరేట్లు పెంచకపోవడం సరికాదు

- తెలంగాణ అల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



రైస్ మిల్ రంగంలో పనిచేస్తున్న హమాలీల కూలీల ఒప్పంద గడు మార్చి 31 ముగిసినా నేటికీ కూలిరేట్లు పెంచకపోవడం సరి కాదని తెలంగాణ అల్ హమాలి వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి అన్నారు. మంగళవారం తెలంగాణ రైస్ మిల్ హమాలి వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నలగొండ నియోజకవర్గం విస్తృత సమావేశం దొడ్డి కొమరయ్యభవన్లో జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన వీరారెడ్డి మాట్లాడారు. 2023 మార్చి 31 తో నల్గొండ నియోజకవర్గ రైస్ మిల్ అమాలి కూలి రేట్ల ఒప్పంద గడువు ముగిసిందని అనేకమార్లు నోటీసులు ఇచ్చినప్పటికీ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రేట్లు పెంచడం లేదని అన్నారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం మాట్లాడుతూ బీహార్ రాష్ట్రం నుండి వలసలు వచ్చి రైస్ మిల్లుల దగ్గర పనిచేస్తున్న వలస కార్మికులకు యాజమాన్యాలు కల్పించవలసిన మౌలిక సదుపాయాలు కల్పించడంలో నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ అల్ హమాలి వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దండంపల్లి సత్తయ్య మాట్లాడుతూ ఈ సమావేశానంతరం యాజమాన్యాలకు సమ్మె నోటీసులు ఇవ్వాలని అక్టోబర్ 18 తర్వాత ఏ రోజు నుండైనా పూర్తిగా రైస్ మిల్లుల పని బంద్ చేసి నిరసన తెలపాలని నిర్ణయించడం జరిగిందని అన్నారు. యాజమాన్యాలు స్పందించి వెంటనే ఈలోపు జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి మిర్యాలగూడ లో పెరిగిన విధంగా నల్లగొండలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. హమాలి ఫెడరేషన్ జిల్లా కోశాధికారి సాగర్ల యాదయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వివిధ రైస్ మిల్లు హమాలీ మేస్త్రీలు నెలకొందరాశి లింగయ్య, దొమ్మాటి సైదులు, బురకల నరసింహ, కాడింగ్ బిక్షం, సూరజ్ పటేల్, మిథిలేష్, వీర కిషోర్, కపిల్, నందు, తిలక్ పటేల్, ధర్మవీర్ పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే తమ లక్ష్యం



నవతెలంగా-భూదాన్ పోచంపల్లి

గ్రామాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడమే తమ లక్ష్యమని భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు.మంగళవారం మండలంలోని ఇంద్రియాల, శివారెడ్డి గూడెం,జలాల్‌పూర్, మెహర్‌నగర్,హైదర్‌పూర్, భీమనపల్లి, జిబ్లాక్‌పల్లి, వంకమామిడి, ధర్మారెడ్డి పల్లి గ్రామాలలో పర్యటించి గ్రామాల్లోని సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజి పనులకు,పీహెచ్‌సీ సెంటర్ భవనాలకు, ఓపెన్ జిమ్ ల, కుల సంఘాల కమ్యూనిటీ భవనాల శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ.ఇంద్రియాల శివారెడ్డి గూడెం గ్రామ ప్రజలు బ్రిడ్జి నిర్మాణం కావాలని గత కొన్ని సంవత్సరాల నుండి పోరాటం చేస్తున్న గత ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం వల్ల వారు ఎంతో ఇబ్బందులు పడిన పరిస్థితి పైల శేఖర్ రెడ్డి ప్రజల సమస్యలను అర్థం చేసుకొని వెంటనే ప్రజల చిరకాల కోరిక మూసి నది పై బ్రిడ్జి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడంతో ఆ గ్రామ ప్రజలు ఎమ్మెల్యే కు హర్షం వ్యక్తం చేశారు. పోచంపల్లి మండల వ్యాప్తంగా కొన్ని వేల కోట్ల రూపాయలను మంజూరు చేయించి అన్ని గ్రామాలలోని నూతన గ్రామ పంచాయతీలు భవనాలు కుల సంఘాల భవనాలు సీసీ రోడ్లు సీట్ లైట్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ బీటీ రోడ్లు బ్రిడ్జి నిర్మాణాలు చేపట్టి రవాణా సదుపాయాలను మెరుగుపరచామన్నారు ఈ తొమ్మిది సంవత్సరాల కాలంలో ఎంతో అభివృద్ధి చేశామన్నారు గ్రామాల్లో ఉన్న సమస్యలను తమ దృష్టి తీసుకువస్తే వాటిని పరిష్కరించేందుకు చేస్తామన్నారు రాష్ట్రంలో అమలు కాని సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో అమలయాయ అన్నారు గ్రామాల్లోని యువతకు క్రీడా పరికరాలను అందించారు. కార్యక్రమంలో ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ జడ్పిటిసి కోట పుష్పలత మల్లారెడ్డిమండల పార్టీ అధ్యక్షులు పార్టీ సుధాకర్ రెడ్డి చిలువేరు బాలనరసింహ వెంకటేశం ఎంపీటీసీ బత్తుల మాధవి ధర్మారెడ్డి పల్లి గ్రామ సర్పంచ్ సామ రవీందర్ రెడ్డి సర్పంచులు మహిపాల్ రెడ్డి వెంకటేశం పగిళ్ల సుధాకర్ రెడ్డి సింగల్ విండో చైర్మెన్ కందాడిభూపాల్‌రెడ్డి, రావుల శేఖర్‌రెడ్డి, ఉప్పునూతల వెంకటేశం కాటంరాజు గౌడ్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలు శ్మశానవాటికలు, వైకుంఠధామాలకే పరిమితం

నవతెలంగాణ-అర్వపల్లి



రాష్ట్రవ్యాప్తంగా గ్రామాలన్ని శ్మశానవాటికలు, వైకుంఠదామాలకే పరిమితమయ్యాయని, ఎక్కడ అభివృద్ధికి నోచుకోలేదని కాంగ్రెస్ నాయకులు మందుల సామేలు అన్నారు. మంగళవారం ఆయన మండలకేంద్రంలో కాంగ్రెస్ చేరిన అనంతరం స్థానిక నాయకులను కలుసుకొని మాట్లాడారు.పేదల కందిస్తానన్న మూడు ఎకరాల భూమి అంది ఇవ్వలేదని అన్ని రకాల వివరణ నాలోన ఆన్లైన్లో నమోదు చేసి దళిత బంధువుని ఎక్కడ ఆన్లైన్లో నమోదు చేయలేదన్నారు దళిత బందును పేదలకు అందజేయకుండా బీఆర్ఎస్ పార్టీ నాయకులకే పరిమితం చేశారన్నారు.మరోవైపు గృహలక్ష్మి పేరుతో ప్రజలను మభ్యపెడుతున్నారని అన్నారు. వడగండ్ల వర్షంతో రైతులు నష్టపోయారని నేటికీ ఇటువంటి నష్టపరిహారిని అందించలేదన్నారు. నీళ్లు నిధులు నియామకాల పేరుతో ప్రజలను మభ్య పెట్టారని అన్నారు. రైతు లుకు రుణమాఫీ పూర్తిగా బ్యాంకుల్లో రుణమాఫీ కాలేదన్నారు సగానికి పైగా రైతులు . రుణమాఫీకి నోచుకోలేదన్నారు. రుణమాఫీని రైతులందరికీ మాఫీ చేయాలని డిమాండ్ చేశారు అధికారులు పోలీసులు టిఆర్ఎస్ పార్టీకి పరిమితమయ్యారన్నారు అధికారుల ది పదవి శాశ్వతమని ప్రజలకు అండగా ఉండాలని కానీ నేడు కాంగ్రెస్ నాయకుల పై కేసులు పెట్టి ప్రజలను భయభ్రాంతులకు గురించి చేస్తున్నారు. కావాలనే కేసులు నమోదు చేస్తున్నారన్న వచ్చేది ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అని ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతాయి అన్నారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్ రెడ్డి, నర్సింగ శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షుడు మోరపాక సత్యం, మాజీ ఎంపీటీసీ కుంభం మధు, దాసరి సోమయ్య,దిర్శినపు యాదయ్య, కుంభం సత్తయ్య,నల్లగుంట్ల శ్రీను, జయంత్,బాషపోలు శ్రీను,అమీన్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

గొంగిడి సునీత గెలుపే లక్ష్యం

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్తా పనిచేయాలని బీఆర్ఎస్ పట్టణ సెక్రెటరీ జనరల్ పాపట్ల నరహరి కోరారు.యాదగిరిగుట్ట పట్టణంలో మయూరి హోటల్‌లో మంగళవారం, పట్టణ ముఖ్య కార్యకర్తలు, బూత్, వార్డు అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. సీ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదగిరిగుట్ట పట్టణంలో బీఆర్ఎస్‌ను బలోపేతం చేసే దిశగా ప్రతి కార్యకర్త, నాయకుడు కృషి చేయాలన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి గడపకు తిరిగి వివరించాలని తెలిపారు. త్వరలోనే పట్టణంలోని 12వార్డుల్లో వార్డుల సమావేశం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. వార్డులో ప్రభుత్వం నుంచి వచ్చిన పథకాలను వివరించడంతో పాటు, యాదగిరిగుట్ట పట్టణంలో జరిగిన అభివృద్ధిని వివరించనున్నట్లు తెలిపారు.యాదగిరిగుట్ట మున్సిపాలిటీ నుంచి వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునితామహేందర్ రెడ్డి ని అధిక మెజార్టీని ఇచ్చే విధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు



పెలిమెల్లి శ్రీధర్‌గౌడ్, పట్టణ కార్యదర్శిలు పేరబోయిన సత్యనారాయణ, గడ్డం చంద్రం, శిఖ శ్రీను, దేవపూజ అశోక్, బరిగే జానీ, ఆవుల సాయి, సుడుగు శ్రీనివాస్ రెడ్డి, అంకం నర్సింహ, కాంటేకార్ పవన్, అన్నందాసు సుజాత, కళ్లెం స్వాతి, ముక్కెర్ల అండాలు, బండ రామస్వామి, సుడుగు భాస్కర్ రెడ్డి, కొన్యాల నర్సింహారెడ్డి, గ్యాదపాక క్రాంతి, ముక్కెర్ల వీరేష్, వార్డు అధ్యక్షులు చిత్తర్ల బాలయ్య, ఆకుల బాల్ నర్సింహ, కరుణాకర్, శివరాత్రి నరేష్, బండి వాసు, ముక్కెర్ల శ్రీశైలం, మాటూరి వెంకటయ్య, గుండ్లపల్లి లింగం , ఎస్.కే దావూద్ తదితరులు పాల్గొన్నారు.

అధిక సాంద్రత సాగుతో అధిక దిగుబడులు

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

రైతులు పత్తి పంటను అధిక సాంద్రత విధానంలో పంటను సాగు చేస్తే పంట అధిక దిగుబడి వస్తుందని జాతీయ పత్తి పరిశోధన సంస్థ కోయంబత్తూర్ శాస్త్రవేత్త డాక్టర్. ఆముద అన్నారు. మంగళవారం కొండమల్లేపల్లి మండల పరిధిలోని గుమ్మడవెల్లి గ్రామంలో అధిక సాంద్రత విధానంలో సాగు చేసినటువంటి పత్తి పంటను కృషి విజ్ఞాన కేంద్రం కంప సాగర్ నల్గొండ క్షేత్ర ప్రదర్శన ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి పంట పరిశీలన కార్యక్రమంలో పాల్గొని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాసరావు, డాక్టర్ కె చంద్రశేఖర్ , ప్రోగ్రాం కోఆర్డినేటర్స్, రైతులు బొడ్డుపల్లి ముత్యాలు, కృష్ణయ్య, ముత్తయ్య, చంద్రయ్య, నరసింహ, జానకిరామ్, అంజయ్య శ్రీరాములు తదితర రైతులు పాల్గొన్నారు.



రూ.6 కోట్లతో అభివద్ధి పనులకు శంకుస్థాపన

- గృహలక్ష్మీపై ప్రశ్నించిన మహిళ పట్ల ఎమ్మెల్యే దురుసు వ్యాఖ్యలు

నవతెలంగాణ-వేములపల్లి

నల్లగొండ జిల్లా వేములపల్లి మండలంలోనివేములపల్లి, శెట్టిపాలెం, మొల్కపట్నం, సల్కునూరు, కామేపల్లి,రావులపెంట గ్రామాల్లో రూ.6 కోట్లతో చేపట్టిన పనులకు మంగళవారం ఎమ్మెల్యే భాస్కర్‌రావు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.మండలంలోని శెట్టిపాలెం గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవన ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే భాస్కరరావు మహిళా పట్ల దురుసు వ్యాఖ్యలు చేశారు. గ్రామపంచాయతీ భవనం గ్రంథాలయభవనం ప్రారంభోత్సవం ఎమ్మెల్యే మాట్లాడుతుండగా అదే గ్రామానికి చెందిన వనం విజయ తనకు గహలక్ష్మీ పథకం కింద పేరు నమోదైతే తొలగించారని ఆవేదన వెలుబుచ్చింది.సభ మధ్యలో మాట్లాడడంతో అసహనానికి గురైన ఎమ్మెల్యే ఆమెపై ఆగ్రహంతో ఊగిపోయారు.' దొంగ ముండా.. హౌలా దానా ..పనికిమాలిన దానా.. నీకు ఇల్లు పెట్టను పో.. ఏం చేసుకుంటావో చేసుకో.. దాన్ని బయటకి నెట్టేయండంటూ' దురుసుగా వ్యవహరించారు. అక్కడే ఉన్న పోలీసులు ఆమెను బలవంతంగా బయటకు తీసుకువచ్చారు.గహలక్ష్మి పథకంపై ఆవేదన వెలుబుచ్చితే దురుసుగా ప్రవర్తించడం పట్ల మహిళ దుఃఖంతో సభ బయటకు వెళ్లి వచ్చింది. మహిళ పట్ల ఎమ్మెల్యే ప్రవర్తించిన తీరు పట్ల పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రో చైర్మెన్ విజయసింహారెడ్డి, చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి,జెడ్పీటీసీ ఇరుగు మంగమ్మ వెంకటయ్య, చిర్ర మల్లయ్య, కరుణాకర్‌రెడ్డి, మజ్జిగ పద్మ సుధాకర్ రెడ్డి , పిఎసిఎస్ చైర్మెన్ జేరిపోతుల రాములుగౌడ్,శ్రీధర్‌రెడ్డి, దొంతిరెడ్డి వెంకట్‌రెడ్డి, బాబయ్య, కట్ట మల్లేశ్‌గౌడ్, గౌరు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





బీఆర్ఎస్ సభ సూపర్‌హిట్

నవతెలంగాణ-సూర్యాపేట

సూర్యాపేటలో ఐటీ మంత్రి కేటీఆర్ పర్యటనను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం స్థానిక మంత్రి క్యాంపు కార్యాలయంలో పట్టణ కమిటీ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కేటీఆర్ పర్యటన బీఆర్ఎస్ శ్రేణుల్లో సరి కొత్త జోష్‌ను నింపిందన్నారు. కేటీఆర్, మంత్రి జగదీశ్‌రెడ్డిల ప్రసంగం కార్యకర్తలలో సరి కొత్త ప్రేరణను నింపిందని తెలిపారు. తరలి వచ్చిన జన సందోహమే మరోసారి జగదీష్ రెడ్డి నాయకత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారనడానికి నిదర్శనం అన్నారు. రూ.7500 కోట్లతో నియోజకవర్గంలో మంత్రి జగదీశ్‌రెడ్డి చేసిన అభివృద్ధిని ప్రజలు గుర్తించారని పేర్కొన్నారు.మంత్రి హ్యాట్రిక్ విజయం ఖాయమైందన్నారు.జిల్లాలో తిరుగులేని శక్తిగా ఉన్న బీఆర్ఎస్‌కు సూర్యాపేట సభ కొండంత భరోసాను ఇచ్చిందని తెలిపారు.అన్ని వర్గాల ప్రజానీకం కేటీఆర్ ర్యాలీ కి, సభకు స్వచ్ఛందంగా తరలివచ్చి బీఆర్ఎస్ వెన్నంటే ఉంటామని సంకేతాలిచ్చారని తెలిపారు. తొమ్మిదిన్నరేండ్లుగా బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజల పాలిట వరంగా మారాయన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తుండడంతో అన్ని వర్గాల ప్రజానీకం బీఆర్ఎస్ వైపు మొగ్గుచూపుతోందన్నారు.ఈ సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ అన్నపూర్ణమ్మ, జిల్లా గ్రంథాలయ చైర్మెన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ వైస్‌చైర్మెన్ పుట్టా కిషోర్, పట్టణ అధ్యక్షులు సవరాల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి బూరార్ బాల సైదులు గౌడ్, నాయకులు రమేష్,బొమ్మగాని శ్రీనివాస్, మైనారిటీ నాయకులు అజీజ్, రేణుబాబు, పరమేష్ పాల్గొన్నారు.

కార్పెంటర్ షాపులకి ట్రేడ్ లైసెన్స్ తీసుకోవద్దు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నలగొండ పట్టణంలో మునిసిపాలిటీ వారు ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని మా కార్పెంటర్ షాపులను అడుగుతున్నారని కార్పెంటర్‌లు ఎవరూ ట్రేడ్ లైసెన్స్ తీసుకోరని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి. సలీం తెలిపారు. మంగళవారం తెలంగాణ కమ్మరి వడ్రంగి కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) నల్గొండ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నల్గొండ మున్సిపాలిటీ ముందు ధర్నా నిర్వహించి అసిస్టెంట్ కమిషనర్ కు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. రోజువారి కూలిగా భవన నిర్మాణ రంగంలో వస్తున్న కొద్దిపాటి పనిని షాపు పెట్టుకుని జీవనం కొనసాగిస్తున్న తాము ట్రేడ్ లైసెన్సు తీసుకోవడం, దానికి సంబంధించిన ఫీజులు చెల్లించడం చేయలేమని తెలిపారు.కార్పెంటర్‌లు చేసేది వ్యాపారం కాదని, తను బ్రతుకుతూ మరొకరికి ఉపాధి కల్పిస్తూ జీవనోపాధి పొందుతున్నారని అన్నారు. కార్పెంటర్లకు ట్రేడ్ లైసెన్స్ విధానం రద్దు చేయాలన్నారు. ఈ ధర్నాలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య ,తెలంగాణ కమ్మరి వడ్రంగి కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ నల్గొండ పట్టణాధ్యక్షుడు సలివొజు సైదాచారి, కార్యదర్శి దాసోజు ప్రభుచారి, యూనియన్ ఉపాధ్యక్షులు ఎండి. షంషుద్దీన్, బైరోజు ఆంజనేయు గుంటోజు సోమయాచారి ,యూనియన్ సహాయ కార్యదర్శి మారోజు బ్రహ్మచారి, యూనియన్ ఉపాధ్యక్షులు గడగోజు శ్రీనివాస చారి, యూనియన్ ప్రచార కార్యదర్శి మేడారం నరసింహాచారి, యూనియన్ కార్యవర్గ సభ్యులు మట్టోజు శ్రీనివాస చారి, బత్తినోజు సైదాచారి యూనియన్ కార్యవర్గ సభ్యులు, కార్పెంటర్ వర్క్ సీనియర్ మేస్త్రిలు, వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా గణేష్ శోభాయాత్ర

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలోని కొలనుపాక రోడ్డు, సంతోష్ నగర్‌లలో ఏర్పాటుచేసిన గణేష్ విగ్రహాల శోభాయాత్రను మంగళవారం నిర్వహించారు. కాలనీవాసులచే అర్చకులు వేదాటి సత్యనారాయణ శాస్త్రి ప్రత్యేకపూజలు నిర్వహించారు.శోభాయాత్ర సందర్భంగా ఆటాపాటలతో హోరెత్తించారు.ఈ కార్యక్రమంలో సంతోష్ యూత్ కమిటీ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-రాజపేట

టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య సమక్షంలో రాజపేట పట్టణానికి చెందిన యువత మంగళవారం కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో పిండి కూర మహేష్, గుర్రం రూపేష్, మారోజు వెంకటేష్, గౌటే సాయిబి, ఎండి అసాద్, సాయికిరణ్, అమరేందర్, స్వామి పవన్ కుమార్, వేణు అభిషేక్, రాజేష్ రాజు, ఈశ్వర్, కార్తీక్ , అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.



విద్యుత్ కోతలతో ఎండుతున్న పంట పొలాలు

- పురుగుమందును చేతబట్టి నిరసన తెలిపిన రైతులు

నవతెలంగాణ-పాలకవీడు

మండల పరిధిలోని ఆ లింగాపురం సబ్‌స్టేషన్ వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది.కొందరు రైతులు పురుగుమందుల డబ్బాలు చేత పట్టుకొని విద్యుత్ సబ్ స్టేషన్‌లోకి వెళ్లారు. కరెంటు కోతల వల్ల చేతికొచ్చిన పంట పొలాలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.తమ గ్రామానికి వచ్చే ఫీడర్ పై అధిక లోడు వేయడం వలనే తమకు విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడుతుందని ఆపరేటర్ దృష్టికి తీసుకెళ్లారు. రాత్రి సమయంలో సరఫరా అవుతున్న కరెంటు అనేకసార్లు ట్రిప్ అవుతుందని వాపోయారు. రాత్రి సమయంలో బోరు బావుల వద్ద అనేక ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అనేకసార్లు విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లిన తమ సమస్య పరిష్కారం కావడం లేదని చెప్పుకొచ్చారు. ఇదే అంశంపై హుజూర్‌నగర్ డివిజన్ విద్యుత్ అధికారి సక్రునాయక్ నవతెలంగాణ వివరణ కోరగా, అలింగాపురం సబ్‌స్టేషన్‌లో ఆ గ్రామ ఫీడర్‌పై అధిక లోడు లేదని స్పష్టం చేశారు.అధిక లోడు ఉండడంతో ఇబ్బందులు వస్తున్నాయన్నాయనది రైతుల అపోహ మాత్రమేనని తెలిపారు. తమ సిబ్బందితో క్షేత్రస్థాయి పరిశీలన చేసి వ్యవసాయ విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చూస్తామని తెలిపారు.



బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-కోదాడరూరల్

అభివృద్ధి,సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ పేర్కొన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అనంతగిరి మండలం పాలవరం గ్రామం నుండి కాంగ్రెస్‌కు చెందిన మాజీ ఎంపీటీసీ మాదాసు వెంకన్న, కందగట్ల కోటయ్య, మాదాసు రాములుతో పాటు 100మంది ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.పార్టీలోకి చేరిన వారికి గులాబీ కండువాలను కప్పిపార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో మూడోసారి బీఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయమని జోస్యం చెప్పారు.సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమపథకాలు, రాష్ట్ర అభివృద్ధిని చూసి ప్రజలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు.ప్రతికార్యకర్త కుటుంబానికి గులాబీ పార్టీ అండగా నిలుస్తున్నదని భరోసా ఇచ్చారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు శక్తివంచన లేకుండా కృషిచేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు మట్టపల్లి సైదులు,కాసాని వెంకయ్య పాల్గొన్నారు.

రఘునాథపురంను మండలంగా ప్రకటించాలని వినతి

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలంలోని రఘునాథపురం గ్రామాన్ని మండలం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం వెంటనే గెజిట్‌ను విడుదల చేయాలని కోరుతూ మంగళవారం కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డికి మండలసాధన జేఏసీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.వినతిపత్రం అందజేసిన వారిలో మాజీ ఎమ్మెల్యే కుడుదుల నగేశ్, సీపీఐ జిల్లా కార్యదర్శి గోదాశ్రీరాములు, కలకుంట్ల కొమురయ్య, చల్లురుచిన్నపోచయ్య, గుర్రంసిద్ధిరాములు, కటకం వెంకటేశం, బందెల యదగిరి రచ్చనర్సింహులు బింగిపాండు పీర్లపల్లిస్వామి పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల డిమాండ్లను నెరవేర్చాలి

నవతెలంగాణ-భువనగిరి రూరల్

మధ్యాహ్న భోజన వంట కార్మికులకు రావాల్సిన పెంచిన వేతనాలు బ్యాంకు ఖాతాలో వెంటనే జమ చేయాలని,వారి డిమాండ్లను నెరవేర్చాలని రైతుసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరు రాజయ్య డిమాండ్ చేశారు. మంగళవారం మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మెకు ఆయన సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోరేటి రాములు, ఎండి ఇమ్రాన్, జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, మధ్యాహ్న భోజన వంట కార్మికుల జిల్లా అధ్యక్షురాలు బాగుల వసంత, ప్రధాన కార్యదర్శి ముంతాజ్ బేగం, నాయకులు మణెమ్మ, నిర్మల, సంధ్య, లక్ష్మీ స్వప్న, శ్యామ్, జిన్న కృష్ణ, అండాలు, వాణి, పద్మ, కృష్ణవేణి, లలిత, సుగుణ, మమత లు పాల్గొన్నారు.

సంస్థాన్‌నారాయణపురం : మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి దోనూరి నర్సిరెడ్డి డిమాండ్ చేశారు.మద్యాహన్న భోజన కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఈ నెల5న సమ్మె చేయనున్నట్టు మంగళవారం ఎంఈఓ కార్యాలయంలో మెన్ నోటీసులు అందజేశారు.ఈ సందర్భంగా నర్సిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఆలోచించి గుడ్లు,గ్యాస్ సబ్సిడీ అందజేయాలని, ఏడాదికి రెండు జతలు కాటన్ చీరలు ఇవ్వాలని,కనీస వేతనం నెలకు రూ.18వేలు ఇవ్వాలని, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 5వ తేదీ నుండి సమ్మె చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు చింతకింది చంద్రమ్మ ఎర్రోళ్ల అమృత,కే స్వరూప,యాదమ్మ ముత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

అజయ్ కుమార్ మిశ్రాను మంత్రివర్గం నుండి తొలగించాలి

నవతెలంగాణ-మునుగోడు

లఖీంపూర్ కేరి లో రైతులు ,విలేకరి మరణానికి కారణమైన అజయ్ కుమార్ మిశ్రా ను మంత్రివర్గం నుండి తొలగించాలని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండ శ్రీశైలం డిమాండ్ చేశారు . మంగళవారం తెలంగాణ సంయుక్త కిసాన్ మోర్చా తెలంగాణ కమిటీ కన్వీనర్లు, కార్మిక సంఘాల రాష్ట్ర నాయకుల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వానికి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులపై వాహనాలతో తొక్కించి కిరాతకంగా హత్య చేసిన అజయ్ కుమార్ మిశ్రా కుమారుడు అశీస్ మిశ్రను కఠినంగా శిక్షించాలని,రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని కోరారు.ే ఉద్యోగ భద్రత, సామాజిక సేవల కోసం ప్రైవేటీకరణను రద్దు చేయాలని, విద్యుత్ సవరణ బిల్లును రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి సూచించారు . కౌలు రైతులను గుర్తించి రుణ అర్హత కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మిర్యాల భరత్ , సహాయ కార్యదర్శి వరికుప్పల ముత్యాలు , మండల నాయకులు వ్యాసరాని శ్రీను , వేముల లింగస్వామి తదితరులు ఉన్నారు

బీఆర్ఎస్‌లో చేరిక

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

ఆలేరు మండలం రాఘవపురం,టంగుటూరు ,రాజపేట మండలం నమిలే గ్రామాల నుండి కాంగ్రెస్ బిజెపి పార్టీలకు చెందిన నాయకులు మంగళవారం బిఆర్ఎస్ లో చేరారు.వారిని కండువాలు కప్పి డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలేర్ లో బిఆర్ఎస్ హవ నడుస్తుంది అన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కేసీఆర్ నాయకత్వంలో పనిచేయడానికి స్వచ్ఛందంగా పార్టీలోకి వస్తున్నారని తెలిపారు .ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డమీది రవిందర్ ఆలేరు బిఆర్ఎస్ అధ్యక్షులు గంగుల శ్రీనివాస్ యాదవ్ , పిఏసిఎస్ చైర్మన్ మల్లేష్ ,జిల్లా నాయకులు ఆరే రాములు రాఘవపురం సర్పంచ్ శ్రీ రామ్ ప్రసాద్ ,టంగుటూరి ఎంపిటిసి జూకంటి అనురాధ అనిల్, నాయకులు వెంకటేష్ కరికె మల్లేష్ ,పరదే సంతోష్ ,ఎలగందుల వెంకటేష్ ,ఎగ్గిడి అశోక్ పాల్గొనగా బిఆర్ఎస్ లో చేరిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కుదుదుల ఎల్లేష్ ,వస్పరి మల్లేశం ,జూకంటి సత్తయ్య ,కల్లెపు శ్రీనివాస్ ,మారోజు స్వామి ,జూకంటి బాబు బిజెపి నుండి మేకల శ్రీనివాస్ ,సోమయ్య ,మేకల రాములు తదితరులు ఉన్నారు.



రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీల్లో బీసీ గురుకుల విద్యార్థులు

నవతెలంగాణ-బొమ్మలరామారం

వరంగల్ జిల్లా హనుమకొండలో జరిగినటువంటి రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీల్లో మండలంలోని చీకటిమామిడి గ్రామానికి చెందిన బీసీ గురుకుల విద్యార్థులు 30 మంది పాల్గొన్నారు.అందులో 19 మంది మూడవ స్థానం, ముగ్గురు రెండవ స్థానంలో నిలిచారు.జాతీయ స్థాయికి నలుగురు ఎంపికయ్యారు.పంజాబ్ లో జరిగే జాతీయస్థాయి ఫెన్సింగ్ పోటీలకు ఘన విజయం పొందాలని ప్రిన్సిపల్ స్వప్న అభినందించారు. ఈ కార్యక్రమంలో పీఈటి భాస్కర్, శ్రీశైలం, శివ, శ్రీనివాస్, పర్వన్ పాల్గొన్నారు.

రూ.లక్ష విరాళం అందజేత

నవతెలంగాణ-ఆలేరు టౌన్

ఆలేరు పట్టణంలో దాతల సహకారంతో హరిహర పుత్ర అయ్యప్ప స్వామి, నూతన దేవస్థాన నిర్మాణానికి కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి బీర్ల ఐలయ్య కమిటీ సభ్యులకు రూ.లక్ష విరాళం అందజేశారు.ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు మొరిగాడివెంకటేష్, యేలుగల చంద్రమౌళి,పాషికంటి. శ్రీనివాస్, మంగళారపు.శ్రీనివాస్ పాల్గొన్నారు.

గుర్తుతెలియని మృతదేహానికి అంత్యక్రియలు

నవతెలంగాణ-మిర్యాలగూడ

గుర్తు తెలియని మృతి దేహానికి ముస్లిం సాంప్రదాయాల ప్రకారం మంగళవారం అంత్రక్రియలు నిర్వహించారు. మిర్యాలగూడ పట్టణంలో భిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తున్న 80 ఏళ్ల వృద్ధుడు అనారోగ్యంతో ఏరియా హస్పిటల్‌లో చికిత్స పొందుతూ ఇటీవల మృతిచెందారు. అతని కుటుంబ సభ్యులు ఆచూకీ అందకపోవడంతో అనాధ శవంగా గుర్తించారు. విషయం తెలుసుకున్న ఆల్ మదీనా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముక్తి ఉమర్ కాష్మీ మృతుడు ముస్లిం కావడంతో ముస్లిం సాంప్రదాయాల ప్రకారం వైద్య సిబ్బంది, పోలీసుల పర్యవేక్షణలో అంత్రక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల హఫీజ్ నవాజ్, హఫీజ్ ఇంతియాజ్ ఖాన్, హఫీజ్ రఫిక్ ఖాన్, ఫేహీద్, నాయబ్, సజ్జు, ముబీన్, గగ్గు, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో భారీగా చేరికలు

నవతెలంగాణ-కేతేపల్లి

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయం అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంపసాటి శ్రీనివాస్ యాదవ్ ఎంపీపీ పెరుమాల శేఖర్ అన్నారు. కేతేపల్లి మండలంలోని తుంగతుర్తి గ్రామానికి చెందిన బిఆర్ యస్ నాయకులు, కార్యకర్తలు, బిఆర్ఎస్ పార్టీకి చెందిన 200 కుటుంబాలు కేతపల్లి మండల పార్టీ అధ్యక్షుని మండల ఎంపిపి సమక్షంలో తుంగతుర్తి ఎంపీటీసీ మాజీ ఎంపిటిసి ఉపసర్పంచ్ మాజీ నీటి సంఘం చైర్మన్ బిఆర్ఎస్ కార్యకర్తలు పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీ లోకి మండల పార్టీ అధ్యక్షుడు కంపసాటి శ్రీనివాస్ యాదవ్ .ఎంపీపీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో యన్ యస్ యు ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లి అంజన్ యాదవ్, తుంగతుర్తి గ్రామ శాఖ అధ్యక్షుడు సుమన్ రెడ్డి, మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు లకపాక వెంకన్న, సీనియర్ నాయకులు కొండ పాపయ్య, కొండ కృష్ణ ఎడాకుల అశోక్, జనార్ధన్ రెడ్డి, నరేందర్ రెడ్డి, లకపాక శేఖర్, బాయ్య భాస్కర్, జటంగి సైదులు, జటంగి సొడ య్య లు పాల్గొన్నారు .బి ఆర్ ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీ లో చేరిన వారిలో ఎంపిటీసీ సుధీరెడ్డి సంధ్య వెంకట్ రెడ్డి, ఉపసర్పచ్ కొరివి సరిత విక్రమ్, మాజీ ఎంపీటీసీ కీర్తి లక్ష్మి వెంకన్న, జూలకంటి దామోదర్ రెడ్డి, జూలకంటి వెంకట్ రెడ్డి, ముప్పని నర్సిరెడ్డి, అకపక ఉపేందర్, మేరుగుమల్ల బిక్షం, గాదరి సతీశ్, పాల్వాయి గామయ్య, అడిముల్ల వెంకన్న, గౌడశంఘం అధ్యక్షుడు కీర్తి రమేష్, యాదవ సంఘం అధ్యక్షుడు గుండెబోయిన వీరయ్య, గుడపురి రోశయ్య పాల్గొన్నారు.

విష జ్వరాలు రాకుండా చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-అడవిదేవులపల్లి

అడవిదేవులపల్లి మండల కేంద్రంలోని ప్రజలకు విష జ్వరాలు టైఫాయిడ్ మలేరియా వ్యాధులువ్యాప్తి చెందుతున్నాయి అడవిదేవులపల్లి గ్రామంలో దోమల నివారణ చర్యలు చేపట్టాలని రెండవ వార్డ్ మెంబర్ దేవతల సైదులు.గ్రామ పంచాయతీ కార్యదర్శి కత్తి వాసుదేవ రెడ్డి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది విష జ్వరాలు వ్యాప్తి బారిన పడిన ప్రజలు ప్రైవేట్ హస్పిటల్లో వేల రూపాయలు ఖర్చు చేసిన కొందరికి వ్యాధులు పూర్తిగా నయం కావడం లేదు కావున ప్రతి వార్డుల్లో దోమల మందు ఫాగింగ్ చేసి ప్రజలను రోగాల భారీ నుండి కాపాడాలని కోరడమైనది కార్యక్రమం లో భైరం రంగయ్య. మధు. దేవతల మహేష్. భైరం రాములమ్మ. శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అతితక్కువ ఐఆర్ ప్రకటించడం దారుణం



నవతెలంగాణ-రామన్నపేట

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు కేవలం 5 శాతం ఐ ఆర్ (మధ్యంతర భృతి) ప్రకటించడం అత్యంత దారుణమని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ(యుఎస్పిసి) నాయకులు కంచి రవికుమార్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అతి తక్కువ ఐ ఆర్ ప్రకటించడంపై మంగళవారం భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలతో మండలంలోని మునిపంపుల కాంప్లెక్స్ పాఠశాలలో పలువురు ఉపాధ్యాయులు నిరసన ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనీసం 15 శాతం ఐఆర్, పెండింగ్‌లో ఉన్న డీఏలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తిరుమల్‌రెడ్డి, ఉపాధ్యాయులు, నాయకులు సిలివేరు అనిల్‌కుమార్, సోని, మట్టారెడ్డి, శ్రీనివాస్, గీత, పీఈటీ శ్రీనివాస్, విజయ్‌రెడ్డి, కృష్ణయ్య, నాన్ టీచింగ్ సిబ్బంది అమరయ్య, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్‌ఎం :రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలతో చర్చించకుండా ఏక పక్షంగా 5శాతం మధ్యంతర భృతి ప్రకటించడాన్ని వ్యతిరేకిస్తూ మంగళవారం మండలంలోని వివిధ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులు ధరించి విధులకు హాజరై, మధ్యాహ్న భోజన విరామ సమయంలో ప్లకార్డులతో ఉపాధ్యాయులు నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో వెంకన్న,కరుణాకర్, అరవిందరాయుడు,అశోక్ రెడ్డి, నాగమల్లు, అశోక్, సుజాత, బిల్కిష్ ఫాతిమాచంద్రమౌళి, ఉదయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీలపై అధికారుల వేధింపులు ఆపాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్



అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ పై అధికారుల వేధింపులు ఆపాలని సీఐటీయూ జిల్లా నాయకులు మొరిగాడి రమేష్ డిమాండ్ చేశారు.ఆలేరు పట్టణంలో జిల్లా కార్యాలయం ముందు అంగన్వాడీ టీచర్లు చేస్తున్న దీక్షలు మంగళవారానికి 22వ రోజుకు చేరుకుంది.ఈ కార్యక్రమంలో పద్మ ,రమా, లక్ష్మీ మంజుల,మనోరమ్మ,అనూష,సరిత,భారతి, నవీన, రేణుక, రత్న, బలమని, పుష్పలత,అరుణ తదితరులు పాల్గొన్నారు.

రాజపేట:అంగన్వాడిల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలేగాని మభ్యపెట్టే మాటలు మానుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షురాలు బూరుగు స్వప్న హితవు పలికారు.సమ్మెకు ఆమె మద్దతు తెలిపి మాట్లాడారు.ఈనెల 4న చలో హైదరాబాద్ అసెంబ్లీ ముట్టడిని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగ్యలక్ష్మి, భూలక్ష్మి,రజిత,గిరెడ్డి పద్మ, శోభ, స్వప్న ,నిర్మల తదితరులు పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా చేగూరి బాలు

నవతెలంగాణ-భువనగిరి రూరల్

యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా వలిగొండ మండలంలోని టేకుల సోమారం గ్రామానికి చెందిన చేగూరి బాలు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో నియామకపత్రాన్ని యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బర్రె నరేష్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, భువనగిరి అసెంబ్లీ ఇన్‌చార్జ్ వేలిమినేటి సురేష్, అసెంబ్లీ అధ్యక్షులు అవైస్ చిస్తీలు అందజేశారు.

నేడు ఎస్సీ 57 ఉపకులాలఆత్మగౌరవ సభ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

అక్టోబర్ 4న జూబ్లీ బస్టాండ్, సికింద్రాబాద్ వద్ద నిర్వహించనున్న ఎస్సీ 57 ఉపకులాల ఆత్మగౌరవ సభ విజయవంతం చేయాలని ఎస్సీ ఉపకులాల, వ్యవస్థాపక అధ్యక్షులు బైరి వెంకటేష్ పిలుపునిచ్చారు.ఆలేరు పట్టణంలో ప్రభుత్వ విప్ గొంగిడి .సునీత మహేందర్‌రెడ్డితో కలిసి పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గడ్డం.యాదగిరి, ఉపాధ్యక్షులు బండెల. విష్ణుమూర్తి, సహాయ కార్యదర్శి, బెదర కోట. దుర్గేష్, నియోజకవర్గం నాయకులు దర్శనం. స్వామి, పిల్లుట్ల. సంజీవ, పిల్లుట్ల.కుమార్, తూర్పాటి యాదగిరి , రమేష్ , వెంకటేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న మండల సాధన దీక్షలు

నవతెలంగాణ-వలిగొండ రూరల్

మండలపరిధిలోని మత్స్యాద్రి వేములకొండ గ్రామాన్ని నూతన మండల కేంద్రంగా ప్రకటించాలని అఖిలపక్షం నాయకులు కోరారు. మంగళవారం గ్రామంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద అఖిలపక్షం ఆధ్వర్యంలో 438వ రోజు నిరసన దీక్ష కొనసాగింది.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు,మత్స్యాద్రి మండల సాధన సమితి సభ్యులు,అఖిలపక్షం నాయకులు,మహిళలు,యువకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

8న కాంగ్రెస్ ప్రజా చైతన్య యాత్ర...

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మండలంలో ఈనెల 8వతేదీ నుండి టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్ర జరుగుతుందని కాంగ్రెస్ మండల అధ్యక్షులు బోయ దేవేందర్ అన్నారు.మంగళవారం దామెరలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీరిక అంజిరెడ్డి,కేతరాజు అచ్చయ్య,కడగంచి వెంకటేష్,మేకల దేవేందర్ రెడ్డి,పన్నాల రాజిరెడ్డి,నిమ్మల నాగరాజు,దోర్నాల శ్రీనివాస్,ఏనుగు రవీందర్ రెడ్డి,యాస నరసింహారెడ్డి,రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు చేతి కర్రలు పంపిణీ

నవతెలంగాణ-రామన్నపేట

వృద్ధులకు చేతి కర్ర మనోనిబ్బరాన్ని, ఆత్మవిశ్వాసాన్ని, మనోధైర్యాన్ని కలిగిస్తుందని బెస్ట్ సేవా సొసైటీ వ్యవస్థాపకులు బుక్కాఈశ్వరయ్య అన్నారు. మంగళవారం మండలంలోని కక్కిరేణి గ్రామంలో బుక్క ఈశ్వరయ్య తన పుట్టినరోజు సందర్భంగా గ్రామంలోని వృద్ధులకు బెస్ట్ సేవా సొసైటీ ఆధ్వర్యంలో చేతి కర్రలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బెస్ట్ సేవా సొసైటీ ఆర్గనైజర్ వేముల సైదులు, కన్నెబోయిన యాదయ్య, జగన్, పాండు, ఈదులకంటి శివకుమార్, గుండాల మల్లేష్, వేముల చంద్రయ్య, వృద్ధులు నరసింహ, చెన్నయ్య, సత్తయ్య, లింగయ్య, అంజమ్మ, యాదమ్మ, రాములమ్మ, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ చీరలు లబ్ధిదారులందరికి అందాలి

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

ప్రభుత్వం నుంచి వచ్చిన బతుకమ్మ చీరలు లబ్ధిదారులందరికి అందజేయాలనీ తాసిల్దార్ ఎం కృష్ణ సూచించారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.బతుకమ్మ చీరలను రేషన్ షాప్ వారిగా, పేర్లు వున్న అందరికి సక్రమంగా పంపిణీ చేయాలన్నారు.పంచాయతీ కార్యదర్శులు,వీఏఓలు, డీలర్లు సమన్వయంతో గ్రామాలలో ప్రజాప్రతినిధుల సమక్షంలో పంపిణీ చేపట్టాలన్నారు.శాసనసభ్యులు ప్రారంభించిన తరువాత అందరికి పంపిణీ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమం లో ఎంపిడిఓ ఆవుల రాములు,ఎంపీవో నరసింహారావు,ఏపిఎం యాదయ్య, కార్యదర్శులు ,విఓఎలు,రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

ఐద్వా అభివృద్ధికి జయమ్మ కృషి మరువలేనిది

నవతెలంగాణ- చిట్యాల టౌన్

సీపీఐ(ఎం), ఐద్వా చిట్యాల మండల కమిటీల అభివృద్ధికి పామనుగుల్ల జయమ్మ చేసిన కృషి మరువలేనిదని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ అన్నారు. చిట్యాల మండల కేంద్రంలో మంగళవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో జరిపిన జయమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి నివాళులు అర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ రూరల్ మండల కార్యదర్శి అరూరి శ్రీను, మండల పార్టీ నాయకులు నారబోయిన శ్రీనివాసులు, శీలా రాజయ్య, ఐతరాజు నర్సింహా,లడే రాములు, వివిధ ప్రజా సంఘాల నాయకులు కట్ట వెంకటేశం, ఐతరాజు యాదయ్య,లోడె విష్ణుమూర్తి, సుర్కంటి బుచ్చిరెడ్డి, బెలిజ మల్లయ్య, జిట్ట రమేష్, దుర్గేష్ పాల్గొన్నారు.

వృత్తి నిబద్ధతతోనే ఉపాధ్యాయునికి తగిన గుర్తింపు

నవతెలంగాణ -తిరుమలగిరి సాగర్

వృత్తి నిబద్ధతతోనే ఉపాధ్యాయునికి తగిన గుర్తింపు లభిస్తుందని తిరుమలగిరి మండల విద్యాధికారి తరి రాము అన్నారు. మంగళవారం అల్వాల ప్రాథమికొన్నత పాఠశాలలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్ గ్రహీతల సన్మాన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం జిల్లా స్థాయి ఉత్తమ అవార్డ్ పొందిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాపోలు పరమేష్, నియోజకవర్గ స్థాయి అవార్డు పొందిన ఉపాధ్యాయులు. విజయలక్ష్మి, అరుణకుమారి లకు శాలువా మెమోంటో తో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పెంకీస్ పాపిరెడ్డి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కె.శ్రీనివాస్, ఎఎస్ఎంసి ఛైర్మెన్ నాంపల్లి సైదులు, సి ఆర్ పి నాగయ్య, ఉపాధ్యాయులు వీరయ్య, లావణ్య పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులను విడుదల చేయాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు మంగళవారం పాఠశాలల ఎదుట నిరసన తెలిపారు. జడ్.పి.హెచ్.ఎస్, జెడ్పిహెచ్ఎస్ బహల్వాడి పాఠశాలలో ఉపాధ్యాయులు నిరసన తెలిపి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వము ప్రకటించిన ఐ ఆర్ 5శాతంను 20 శాతం గా పెంచాలన్నారు. ప్రభుత్వం ఇవ్వాల్సిన 3 డి ఏ లను వెంటనే మంజూరు చేయాలన్నారు. పెండింగ్ లో ఉన్న డి ఏ, పిఆర్సి, మెడికల్ బిల్లులు, సరెండర్ బిల్లులు బకాయలన్నీ వెంటనే మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు



అలుగుబెల్లి కరుణాకర్ రెడ్డి, టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నాగమణి, టీఎస్ ఈటిఎఫ్ పట్టణ ప్రధాన కార్యదర్శి కట్ల మధుసూదన్, ఉపాధ్యక్షులు సాజీద్ అలీ, ఉప్పల పద్మ, కస్తూరి ప్రభాకర్, కర్నాటి శ్రీనివాసరావు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలి

నవతెలంగాణ-చింతపల్లి

గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని క్రిష్టరాంపల్లి సర్పంచ్ , టిఆర్ఎస్ మండల అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన గ్రామపంచాయతీ నూతన భవనంలో వార్డు సభ్యులు మరియు ప్రజలతో మాట్లాడారు. అన్ని వర్గాల అభివృద్ధి ధ్యేయంగా కేసీఆర్ ప్రభుత్వం పనిచేస్తుందని, రానున్న ఎలక్షన్ లో దేవరకొండ ఖిల్లా పైన టిఆర్ఎస్ జండా ఎగరాలంటే అత్యధిక మెజార్టీతోటి రమావత్ రవీంద్ర కుమార్ ను గెలిపించుకొని దేవరకొండ నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసే సత్తా ఉన్న వ్యక్తి రామావత్ రవీంద్ర కుమార్ అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, ప్రజలు తదితరులున్నారు.

అభ్యర్థి ఎవరైనా గెలుపునకు కృషి చేద్దాం

నకిరేకల్ :రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అధిష్టానం నకిరేకల్ నియోజకవర్గం నుండి ఎవరిని అభ్యర్థిగా ప్రకటించిన సమిష్టిగా పనిచేసి గెలుపుకు కృషి చేయాలని కాంగ్రెస్ మండల, పట్టణ కమిటీలు ఏకగ్రీవంగా తీర్మానించాయి. మంగళవారం స్థానిక శకుంతల ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ 25 ఏండ్లుగా గ్రామాల్లో పార్టీని నమ్ముకుని జెండా మోస్తున్న కార్యకర్తలను గుర్తించి భవిష్యత్తులో రాజకీయ అవకాశాలు కల్పించేందుకు, కార్యకర్తల పక్షాన రాబోయే అభ్యర్థితో రాజకీయ చర్చలు జరిపేందుకు మండల, పట్టణ స్థాయిలో కోఆర్డినేషన్ కమిటీని నియమించారు.నియోజకవర్గంలో నాలుగున్నర ఏండ్లుగా పార్టీకి కష్టకాలంలో ఉన్నప్పుడు సేవలందించిన దైద రవీందర్, కొండేటి మల్లయ్య, నలగాటి ప్రసన్న రాజ్, వేదస్ శ్రీధర్ లకు రాజకీయంగా సముచిత స్థానం కల్పించాలని తీర్మానించారు. మరో 10 రోజులలో మరోసారి మండల, పట్టణ సమావేశం నిర్వహించాలని తీర్మానించారు. ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు లింగాల వెంకన్న, పార్టీ మండల అధ్యక్షుడు యాస కరుణాకర్‌రెడ్డి,నాయకులు నూనెకోటి, తొడుసుసైదులు, దోరేపల్లి యాదగిరి, బాదినిసోమయ్య, సామరవీందర్‌రెడ్డి, చింత పున్నమయ్య రాచకొండగోవింద్, పొలగానివెంకటేష్, మలిగిరెడ్డి రంగారెడ్డి, జిల్లా సంపత్, బండా వెంకట్ రెడ్డి, జాజుల శ్రీనివాస్, సూదిరెడ్డి వెంకట్‌రెడ్డి, సందినేని వెంకటేశ్వరరావు, బొప్పని మహేందర్‌రెడ్డి, కొండ శంకర్‌గౌడ్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

నవతెలంగాణ-హాలియా



అనుముల మండలం హాలియా పట్టణంలోని మిర్యాలగూడ రోడ్డులో ఆంజనేయ రైస్ మిల్ ముందు ఆగి ఉన్న ఆటోను కారు బలంగా ఢీకొట్టడంతో కారులో ఉన్న ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. వివరాల్లోకి వెళ్తే చిట్యాల గ్రామానికి చెందిన బొమ్మరబోయిన రామారావు 40 అదే గ్రామానికి చెందిన నక్క పెంటయ్య 56 మరో ముగ్గురు వ్యక్తులు కార్లో ప్రయాణిస్తున్నారు. వీరిది చిట్యాల గ్రామం అడవిదేవుల పెళ్లి మండలం అందరూ కలిసి సాగర్ నుండి మిర్యాలగూడ వెళ్తున్న క్రమంలో ఈ ప్రమాదం సంభవించింది. నిలిచి ఉన్న వాహనాన్ని అతివేగంతో ఢీకొట్టడం వల్ల ఈ ప్రమాదం సంభవించింది . రామారావు పెంటయ్య లకు బలమైన గాయాలు కావడంతో మార్గమధ్యంలోనే చనిపోయారు. మిగిలిన ముగ్గురికి గాయాలతో నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు రామారావు కొడుకు గోపాలకృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు హాలియా ఎస్సై శోభన్ బాబు తెలిపారు .

.శిలాఫలకాల శంకుస్థాపనలు ఎన్నికల డ్రామా

నవతెలంగాణ- దేవరకొండ

దేవరకొండ నియోజకవర్గం లోఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్ శిలాఫలకాలు శంకుస్థాపనలు ఎన్నికల డ్రామా అని ఆల్ ఇండియా బంజారా సేవా సంగ్ తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మీర్పేట కార్పొరేటర్ బిజెపి సీనియర్ నాయకులు రాత్లావత్ నీల రవి నాయక్ ఆరోపించారు . మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ చందంపేట మండలంలోని పలు గ్రామాల లో అభివృద్ధి పనుల కోసం శంకుస్థాపనలు చేయడానికి వచ్చిన ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పై విమర్శలు చేశారు. ఎమ్మెల్యేగా 10 సంవత్సరాలు అయినా గుర్తుకురాని అభివృద్ధి పనులు, శంకుస్థాపనలు ఇప్పుడు ఎందుకు గుర్తుకొచ్చాయని ప్రశ్నించారు. ఇప్పటివరకు దేవరకొండ నియోజకవర్గం లో ఏ ప్రాంతం లో అభివృద్ధి పనులు చేయలేదని, నూతనంగా ఏర్పడ్డ గ్రామపంచాయతీలకు రోడ్డు సౌకర్యం లేదన్నారు. ఓట్ల వస్తున్నందున సుడిగాలి పర్యటనలు చేస్తూ శిలాఫరకాలతో శంకుస్థాపనలు చేస్తున్నారని ఆరోపించారు. వచ్చే ఎన్నికలలో దేవరకొండ నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యేను నమ్మే పరిస్థితులలో లేరన్నారు . గతంలో మీరిచ్చిన హామీలను ప్రజల్లో గడపగడపకు తిరిగి ఎండగడదామని ఆమె అన్నారు.

యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకుల నిరసనకు మద్దతు

నవ తెలంగాణ-నార్కట్ పల్లి

తెలంగాణ వ్యాప్తంగా 12 విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులు క్రమబద్ధీకరణకు సాగుతున్న ఉద్యమానికి స్వేరో విద్యార్థి సంఘం తమ మద్దతును తెలియజేస్తూ ఎంజి యూనివర్సిటీలో మంగళవారం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలు , బాలికలు అత్యధికంగా ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు చదువుతున్నారు ఉన్నత విద్యను బలోపేతం చేసి నాణ్యమైన విద్యను వారికి అందించాలంటే , సహేతుకమైన నిర్ణయం రెగ్యులరైజేషన్ మాత్రమే అన్నారు. దశాబ్దాలుగా భద్రత లేకుండా విద్యా బోధన చేస్తున్న ఆధ్యాపకులను క్రమబద్ధీకరించడం మానవ హక్కుగా పరిగణించాలని అన్నారు. ప్రభుత్వం స్పందించకపోతే ఇతర విద్యార్థి సంఘాలతో కలిసి తమ కార్యాచరణను ప్రకటించనున్నట్లు తెలిపారు. కాంట్రాక్ట్ అధ్యాపకులు , విద్యార్థి సంఘం ప్రతినిధులు ప్రవీణ్ కుమార్, సందేశ్ తదితరులు పాల్గొన్నారు.

వేముల వీరేశం కు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం బొంగొనిచెరువు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం కాంగ్రెస్ పార్టీ లో చేరిన సందర్భంగా హైదరాబాద్ లోని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు . ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ గునమల్ల నరేష్, కందాటి నర్సిరెడ్డి, సామిడి సాయికృష్ణ రెడ్డి, కంధాటి మహేందర్ రెడ్డి, కందాటి మాధవ రెడ్డి, కందాటి కొండల్ రెడ్డి, కట్ట కిరణ్, సురుగూరి కృష్ణా రెడ్డి, సామ రవిందర్ రెడ్డి, సూరుగురు ప్రవీణ్ రెడ్డి, కట్ట వినోద్, సామ ప్రవీణ్ రెడ్డి, బండారు శ్రీకాంత్ రెడ్డి,సామిడి బాబుల్ రెడ్డి, తీగల శివకృష్ణా రెడ్డి, సామిడి ఆనంద్ రెడ్డి, ఎంపల్ల అనిల్ రెడ్డి, సామ వినయ్ రెడ్డి,సామిడి ప్రవీణ్ రెడ్డి తదతరులు ఉన్నారు.

శ్రద్ధాంజలి ఘటిస్తున్న మున్సిపల్‌చైర్మెన్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నవతెలంగాణ-చిట్యాల టౌన్

చిట్యాల మున్సిపాలిటీ ఆఫీసులో పని చేస్తున్న జూనియర్ అసిస్టెంట్ వెంకన్న గుండెపోటుతో ఆకస్మాతుగా మృతిచేందరు వారి కుటుంబానికి ప్రగాడా సానుభూతి తెలుపుతున్న చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి , వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి , మున్సిపల్ కమిషనర్ రామ దుర్గారెడ్డి కౌన్సిలర్ లు కోనేటి కృష్ణ, బెల్లి సత్తయ్య పార్టీ నాయకులు జిట్ట బొందయ్య పాల్గొనడం జరిగింది.

ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్, సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఏరియా ఆసుపత్రి నుండి పట్టణంలో పలు వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్ మాట్లాడారు. తెలంగాణలో ఆశా వర్కర్లు ఫిక్స్ వేతనం రూ.18 వేలు నిర్ణయించాలన్నారు. ఈ వారంలో ఆశాల జీతాలు పెంచకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు, దీక్షలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి తిరుపతి రామ్మూర్తి, భవాండ్ల పాండు, రొండి శ్రీనివాస్, దయనంద్, కరిమున్నిసా, ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా కార్యదర్శి స్వర్ణ, ఎస్కె తెహెరా, ఎన్. మంగతాయ్, నాగలక్ష్మి, జ్యోతి, రాజేశ్వరి, గోపిక, సరిత, రజిత, సరస్వతి, తదితరులు పాల్గొన్నారు.

హాలియా: ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని ఫిక్స్ వేతనం 18000 రూపాయలు నిర్ణయించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హాలియా కేంద్రంలో



నియోజకవర్గ ఆశ వర్కర్ల పెద్ద ఎత్తున ర్యాలీ తీసి మానవహారం నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అవుతా సైదులు పిఎన్ఎం జిల్లా సహాయ కార్యదర్శి దుబ్బ రామచంద్రయ్య ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు, వెంకటమ్మ,అనూష,సలీమా, రోహిణి, సైదమ్మ వెంకటమ్మ, సత్యమ్మ, ధనమ్మ, పద్మ,నయోమి, మంగ, కలమ్మ ఉన్నారు.

నాంపల్లి: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు ఆశ వర్కర్ల సమ్మె చేస్తున్న దీక్షా శిబిరం వద్ద ప్రజానాట్యంమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) మండల అధ్యక్షురాలు రామావత్ కవిత రాథోడ్, ఉపాధ్యక్షురాలు ఎదుళ్ళ కవిత, ప్రధాన కార్యదర్శి మెగావత్ సునీత, అరుణ, సునీత జిల్లా కమిటీ సభ్యురాలు కోరే లలిత, మమత, ధనలక్ష్మి, చెన్నమ్మ, అనిత, వెంకటమ్మ, ఇంద్ర, జ్యోతి, లక్ష్మమ్మ, రమాదేవి, శంకరమ్మ, మంజుల, రేణుక, ఏ పద్మ, రజిత, సైదమ్మ పాల్గొన్నారు.

దేవరకొండ: దేవరకొండ ఆర్డీవో కార్యాలయం వద్ద ఆశ వర్కర్లు చేస్తున్న సమ్మెకు మాజీ ఎమ్మెల్యే నేనా వత్తు బాలు నాయక్ మంగళవారం మద్దతు తెలుపుతూ మాట్లాడారు. ఆశ కార్యకర్తలకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ ఆశ కార్యకర్తల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిస్కరించాలని డిమాండ్ చేశారు. సమ్మెకు మద్దతు తెలిపిన వారిలో సీఐటీయూ జిల్లా సహా కార్యదర్శి నల్ల వెంకటయ్య , కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జాల నర్సింహారెడ్డి, ఏ వి రెడ్డి, ముక్కమల్ల వెంకటయ్య గౌడ్, పవన్, పట్టణ అధ్యక్షుడు యునుస్, బద్య నాయక్, అశోక్ గౌడ్, ఉమేర్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించేంతవరకు పోరాటం ఆగదు

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించేంతవరకు పోరాటం కొనసాగుతుందని మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షురాలు కరిమున్నీసా అన్నారు. మంగళవారం

మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మెను 6వ రోజుకు చేరుకుంది. మిర్యాలగూడ మండల విద్యాధికారి బాలాజీ కు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు ముఖ్యమంత్రి అసెంబ్లీలో వేతనం పెంచుతు ప్రకటించిన దగ్గర నుండి. జీవో ఎంఎస్ 8 ప్రకారం ఏరియాస్ తో సహా చెల్లించాలని కోరారు పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలన్నారు. కొత్త మెనుకు ఉదయం టిఫిన్ కు బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్నం భోజన నిర్వహణ ను



మిర్యాలగూడ రూరల్..

స్వచ్ఛంద స్వచ్ఛంద సంస్థలకు ఇవ్వరాదని, గుడ్లకు అదనంగా బడ్జెట్ కేటాయించాలని, అవసరమైన గ్యాస్, సబ్సిడీకి ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కుర్ర సైదా , మంగ సైదమ్మ, అరుణ, కళ్యాణి, కవిత తదితరులు పాల్గొన్నారు.

నార్కట్ పల్లి : మధ్యాహ్న భోజన కార్మికులకు జీవో నెంబర్ 8 ప్రకారం పెంచిన వేతనాలు ఏరియర్స్ తో సహా చెల్లించాలని కనీస వేతనం 26000 రూపాయలు నిర్ణయించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి బయన్న నాయకులు భీమగాని గణేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఎంపీడీవో ఆఫీస్ ఆవరణంలో మధ్యాహ్న భోజన కార్మికులు నిరవధిక సమ్మెలో పాల్గొని మాట్లాడారు.. తక్షణమే మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాల పెంపు ఇతర సమస్యలు పరిష్కరించాలని లేని ఎడల నిరవధిక సమ్మె చేస్తున్నట్లు తెలిపారు. వెంటనే ప్రభుత్వం స్పందించి వారి డిమాండ్లను పరిష్కరించాలని కోరారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ (సిఐటియు) మండల అధ్యక్షులు కార్యదర్శి పాటి కృష్ణమ్మ అరుణ జ్యోతి పద్మ రమణ అండాలు లక్ష్మమ్మ జుబేద తదితరులు పాల్గొన్నారు